తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :225 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 28 గురువారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

మోదీ నిర్ణయమే ఫైనల్

మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు

ముంబై, నవంబర్ 27 తెలుగు వెలుగు:

మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు.

వివరాలు 2లో

వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి

కిరీటం పడిపోదు

- దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి
- లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
- నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ గురుకుల బాట
- డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
- విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 27తెలుగు వెలుగు:

తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు.

వివరాలు 2లో

బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..

హైకోర్టు ఆదేశాలపై ఉత్కంఠ

న్యూఢిల్లీ, నవంబర్ 27తెలుగు వెలుగు:

బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును బంగ్లాదేశ్ జెండాను అవమానపరిచారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై హిందువులు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.

వివరాలు 2లో

నాది బీజేపీ డీఎన్ఏ..

ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు

ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 27తెలుగు వెలుగు:

తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

ప్రభుత్వ ఏర్పాటులో

మహాయుతి విఫలం

శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు

అమరావతి, నవంబర్ 27 తెలుగు వెలుగు:



మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి కూటమి విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు . 'అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ మెజారిటీ వచ్చింది. నవంబర్ 26వ తేదీతో శాసనసభ పదవీకాలం కూడా ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిని కూడా నిర్ణయించలేదు.

వివరాలు 2లో

ఇజ్రాయెల్-హెజ్‌బొల్లామధ్య కాల్పులపై కీలకమైన పరిణామం

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రకటించిన బైడెన్

న్యూఢిల్లీ, నవంబర్ 27తెలుగు వెలుగు:

ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విషయంలో కీలకమైన పరిణామం చోటు చేసుకుంది.

వివరాలు 2లో

ప్రజాపాలన అంటే

నిర్బంధాలా..?

నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?

కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, నవంబర్ 27 తెలుగు వెలుగు:

ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగనూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బందిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు.

పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై

హైకోర్టు ఆగ్రహం

చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

హైదరాబాద్, నవంబర్ 27 తెలుగు వెలుగు:



నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది.

వివరాలు 2లో

ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం

గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, నవంబర్ 27 తెలుగు వెలుగు:

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపాదకీయం

విశాఖ రైల్వే జోన్ వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?

విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు పక్రియ వచ్చింది. టెండర్ల పక్రియ మొదలు కావడంతో ఇక రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేటట్లు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొచ్చు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు.ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించి దక్షిన కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎ÷–లోర్లు ఉంటాయి. క్కడ దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాధికారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాఫ్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, అడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం. దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్శబ్దం గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ – జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు.÷న్న చిన్న విషయాలకే అగ్గి బుగ్గి అన్నట్టుండే ఆంధ్ర రాజకీయాల్లో ఎంత వివాదం రేగాలి? ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువంటిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్.దానీ ఎపిసోడ్, అందులోనూ ఆంధ్రతో ఉన్న బంధం గురించి జాతీయ స్థాయి మీడియాలో చర్చ జరుగుతున్న వేళ అసెంబ్లీలో చంద్రబాబు క్లుప్తంగా స్పందించారు. జగన్ మీద ఎప్పుడూ మాట్లాడే ఆరోపణలకే పెద్దపీట వేసి అదానీ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి గౌతమ్ అదానీ అత్యంత దగ్గరి వ్యక్తి. ఇక ఎన్‌డీఏలోనూ చంద్రబాబు ఉన్నారు. నరేంద్ర మోడీతో ఆయన రాజకీయ సావాసం చేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోనూ టీడీపీ, బీజేపీలు భాగస్వాములు. ఇప్పుడు అదానీ మీద ఆరోపణలు చేస్తే నరేంద్ర మోదీ మీద మాట్లాడినట్లే అనుకోవచ్చు. అందువల్ల చంద్రబాబు నాయుడు అదానీ ఇష్యూ గురించి మాట్లాడేందుకు పెద్దగా ఇష్టపడటం లేదనిభావించాలి. చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటానికి మరొక కారణం కూడా ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెడితే, ఇప్పుడు చంద్రబాబు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది.ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల అదానీ గ్రూప్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నుంచి ఈ విషయంపై తీవ్రంగా స్పందన ఆశించలేం.మొత్తంగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి, అటు ప్రధాని నరేంద్ర మోదీకి ఇబ్బంది కలగకుండా ఉండటానికి చంద్రబాబు నాయుడు నామమాత్రంగా స్పందించారని అనుకోవచ్చు. ఏదేమైనా అదానీ ముడుపుల కేసు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 1,750 కోట్ల రూపాయలు అదానీ నుంచి డబ్బులు తీసుకుందని చంద్రబాబు నాయుడుకు వకాల్తా పుచ్చుకునే మీడియా సంస్థలు వార్తలు ప్రచురిస్తున్నాయి. కానీ చంద్రబాబు గట్టిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే జగన్ గురించి మాట్లాడితే అదానీ గురించి మాట్లాడినట్టే.. అంటే అద్గి÷నైల్‌గా నరేంద్ర మోడీ గురించి మాట్లాడినట్టే. ఇది బాబుకు ఇరకాటమే. వాస్తవంగా చూస్తే చంద్రబాబు సీరియస్‌గానే స్పందించాలి. ఎందుకంటే ఆ ఆరోపణ చిన్నది కాదు. గత ప్రభుత్వంలోని కీలక అధికారి తీసుకున్నారన్నది నిజమే అయితే అది ప్రజల సొమ్ము.. ఈ విషయమై చంద్రబాబు కేసు కూడా పెట్టొచ్చు. కానీ అదానీకి దెబ్బ తగిలితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్న బీజేపీతో బాబు కలిసి ఉండటం వల్ల అదానీ వ్యవహారంలో ఆయన ఇరకాటంలో పడ్డారు. క ఈ ఆరోపణల మీద వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా నేరుగా స్పందించలేదు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజు ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. ఆదానీ ముడుపులు ఇచ్చినట్టు మీడియాల్లో వచ్చిన వాదనలు, వార్తలపై పార్టీ పరంగా వివరణ, ఖండన మాత్రం నాలుగురోజుల కిందటే వెలువడింది. ఆ తర్వాత మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమావేశం నిర్వహించి వివిధ మీడియాల్లో వస్తున్న కథనాలను, వార్తలను ఖండించారు.

ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి విఫలం

మొదటిపేజీ తరువాయి

మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అనే పరిస్థితి వచ్చినప్పుడు 26వ తేదీలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్రపతి పాలన విధించాలి' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే మంగళవారం రాజీనామా చేశారు. కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టేవరకూ ఆపద్ధర్మంగా కొనసాగాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ షిండేను కోరారు.

ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి.కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

ప్రభుత్వాలపై ఎందుకింత వ్యతిరేకత!

తెలుగు వెలుగు ప్రతినిధి

ఏడాది ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎన్నికలు జరిగిన పది ప్రధాన దేశాల్లో ఓటర్ల ఆగ్రహమే ఫలితాల్లో కనిపించింది. అమెరికా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, అర్జెంటీనా, సోలమన్ ఐలాండ్స్, తైవాన్, ఇండోనేసియా... తో పాటు ఈ ఏడాది మరో 50కి పైగా దేశాల మధ్యా ఓ అరుదైన సారూప్యత ఏర్పడింది. అది, ఈసారి ఎన్నికలకు వెళ్లిన దేశాల్లో 80శాతం ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. ఈ ఏడాది 70కి పైగా దేశాలు ఎన్నికల పరీక్షకు నిలవడంతో 2024ను ప్రజాస్వామ్య సంవత్సరంగా అభివర్ణించారు. భారత్, అమెరికా, యూకే, యూరోపియన్ యూనియన్,జపాన్, రష్యాలాంటి అనేక చోట్ల ఈ ఏడాది ఎన్నికలు జరిగాయి. అంటే... ప్రపంచ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది తమ మనసులో మాట వినిపించే సంవత్సరంలా నిలిచిందీ 2024. అయితే ఈ దేశాల్లోని మానవాళి మాత్రం తాము 'బతకలేకపోతున్నాం... పరిస్థితులను మార్చండి... పాలనను మెరుగు పర్చండి' అని నినదించింది. ఖండాలు, దేశాలు, పార్టీలు, నాయకులు, సంస్కృతులు వేరైనా అన్ని దేశాల్లోనూ ప్రజల రియాక్షన్ ఒక్కటే. అమెరికా నుంచి ఇండోనేసియా దాకా ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల తీర్పుల అంతరార్థం ఇదే! మరికొన్ని రోజుల్లో సంవత్సరం ముగుస్తున్న దశలో... అనేక దేశాల్లో ఎన్నికలు ముగిశాయి. వీటిలో కేవలం 20శాతం దేశాల్లో మాత్రమే పార్టీలు అధికారాన్ని నిలబెట్టుకున్నాయి. మిగిలిన అన్ని చోట్లా అధికారంలో ఉన్నవారికి ప్రజలు చుక్కలు చూపించారు. వ్యతిరేక ఓటుతో గద్దె దించారు. యూకేలో దశాబ్దకాలంగా అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ పార్టీని ఇంటికి పంపించారు. న్యూజిలాండ్‌లో లేబర్ పార్టీ, జపాన్‌లో ఎల్‌డీపీ, దక్షిణాఫ్రికాలో ఏఎన్‌సీ, తాజాగా అమెరికాలో డెమోక్రాట్లను తిరస్కరించారు. దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా పార్టీ ఎఎన్‌సీ... తొలిసారి ఘోర పరాజయం పాలైంది. అమెరికాలో అధికారంలో ఉన్న పార్టీ వరసగా ఓడిపోవటం వందేళ్లలో ఇదే తొలిసారి. ఒబామా తర్వాత డెమోక్రాట్లు, ట్రంప్ తర్వాత రిపబ్లికన్లు, మళ్లీ ఇప్పుడు బైడెన్ తర్వాత డెమోక్రాట్లు ఓడిపోయారు. నాలుగేళ్ల కిందట వద్దనుకున్న, అనేక కేసులు ఎదుర్కొంటున్న డొనాల్డ్ ట్రంప్‌నే మళ్లీ అమెరికా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించుకున్నారంటే వారిలో ప్రస్తుత ప్రభుత్వ తీరుపై ఎంత వ్యతిరేకత గూడుకట్టుకుందో తెలిసిపోతోంది.ండాల సరిహద్దులను చెరిపేసుకొని ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ఈ ట్రెండ్ చెబుతున్నదేంటి? భౌగోళిక రాజకీయాలు, యుద్ధాలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, వలసలు... అన్నీ కలిసి రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, అస్తవ్యస్త పరిస్థితులను సృష్టిస్తున్నాయి. అవి అన్ని దేశాల్లోనూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. మరోవైపు ఉద్యోగాలు ఊడుతుండటం, జీతాలు తగ్గుతుండటం... ప్రజలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఫలితమే ప్రభుత్వాలపై వ్యతిరేకత! ప్రపంచవ్యాప్త వ్యతిరేకత! మరి కొత్త నాయకత్వాలు ప్రజల తీర్పును ఎంతవరకు గౌరవిస్తాయనేది చూడాల్సివుంది.

మోదీ నిర్ణయమే ఫైనల్

మొదటిపేజీ తరువాయి

బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు.మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు."నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు"అని తెలిపారు. పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శింధే వ్యాఖ్యానించారు. "మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు."ప్రమోషన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు."ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని, ఎవరైనా నిర్ణయం తీసుకున్నా, నేను అది అంగీకరించి, వారికోసం పనిచేస్తానని" అన్నారు.

వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు

మొదటిపేజీ తరువాయి

ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ నిషేధానికి పిటిషన్..

మొదటిపేజీ తరువాయి

ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనట్లు తెలుస్తోంది. ఇస్కాన్ కార్యకలాపాలపై బంగ్లాదేశ్ హైకోర్టు దృష్టి సారించగా, దేశంలో శాంతి భద్రతల పరిస్థితిపై గురువారం ఉదయానికి నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలిచ్చింది. ఉద్రిక్తతలు పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పేర్కొంది. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం, చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొని బంగ్లాదేశ్ జెండా పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలొచ్చాయి.ఈ నేపథ్యంలో ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక చిన్మయ్ అరెస్టును వ్యతిరేకిస్తూ హిందువులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఇప్పటికే మైనారిటీలపై దాడులు జరగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇస్కాన్ కార్యకలాపాలు, చిన్మయ్ కృష్ణదాస్‌పై ఆరోపణల నేపథ్యంలో, బంగ్లాదేశ్‌లో మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రయత్నించాలని మతపరమైన సంఘాలు కోరాయి.

ఇజ్రాయెల్-హెజ్‌బొల్లామధ్య కాల్పులపై కీలకమైన పరిణామం

మొదటిపేజీ తరువాయి

ఇజ్రాయెల్ ప్రభుత్వం హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణపై అంగీకారం కుదుర్చుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో ప్రకటించారు. 'ఇదొక శుభవార్త. నేను ఇజ్రాయెల్, లెబనాన్ నాయకులతో మాట్లాడాను. టెల్‌అవీవ్–హెజ్‌బొల్లాల మధ్య ఉత్కంఠభరిత పరిస్థితులకు ముగింపు చేకూర్చేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలను వారు సమర్థించారు. ఇది ఒక మంచి అడుగు" అని బైడెన్ తెలిపారు.ఇక ఈ పరిణామంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందిస్తూ, ఈ ఒప్పందం ఎంతకాలం అమలులో ఉంటుందనేది లెబనాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. "మేము ఒప్పందానికి కట్టుబడి ఉంటాం. కానీ ఉల్లంఘనల జరిగితే తగిన ప్రతిస్పందన ఇస్తాం. విజయం సాధించే వరకు మేము ఏకంగా పోరాటం కొనసాగిస్తాం" అని నెతన్యాహు స్పష్టం చేశారు.

ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

సింథటిక్ ఎపర్చర్ రాడార్, ఆల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్–3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్–4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రె

తండ్రినే బ్లాక్ మెయిల్ చేసి బిల్లారంగ సమితి (బీఆర్ఎస్)గా మార్చిన నీచుడివి నువ్వు..

కెసిఆర్ ప్రతిపక్ష స్థానాన్ని చెల్లె ఎక్కడికి తన్నుకు పోతుందోనని కేటీఆర్ కు పిస్సలేసింది..

ఇందులో వెనక్కి తగ్గకు కేటీఆర్..

బావ బిల్లా భయంతోనే అమెరికా ట్రిప్ క్యాన్సల్ చేసుకొని గాయగత్తరవుతున్నావ్..

కాంగ్రెస్ పై పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం..

అబద్దాలతో డబుల్ గిన్నిస్ రికార్డు కోసం తండ్లాడుతున్నావ్..

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మాజీ మంత్రి కేటీఆర్ కు స్ట్రాంగ్ వార్నింగ్..

(తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ నవంబర్ 27)

తండ్రి కెసిఆర్ ని గజ్వేల్ ఫామ్ హౌస్ లో బ్లాక్ మెయిల్ చేసి టీఆర్ఎస్ ను (బిల్లా రంగ సమితి) బీఆర్ఎస్ గా మార్చిన నీచుడు మాజీ మంత్రి కేటీఆర్ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. శ్రీకృష్ణ జన్మస్థానం పోయి వచ్చిన చెల్లె ఎక్కడ తండ్రి ప్రతిపక్ష స్థానాన్ని తన్నుకు పోతుందోనని పిసలేసి పోతున్న ఎర్రి రామ్ వు నువ్వు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం..జాగ్రత్త కేటీఆర్ అని హెచ్చరించారు.బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తాను డమ్మీ క్యాండిడేట్ అయితే, నీ డైనమైట్ క్యాండిడేట్ బోయిన్పల్లి వినోద్ కుమార్ కరీంనగర్ నుంచి మూడో స్థానంలో ఎందుకు కులబడ్డాడని నిలదీశారు. కలుషితమైన థర్డ్ క్లాస్ రామ్ (కేటీఆర్) కు మరొక సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మళ్ళీ అదే డైనమైట్ వినోద్ కుమార్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేయించాలని డిమాండ్ చేశారు. అదే మూడో స్థానం నుంచి ఎగబాకుతాడా.. లేక జారుతాడో చూద్దాం.. అని సవాల్ విసిరారు. ఈ విషయంలో కేటీఆర్ వెనక్కి పోవద్దని హెచ్చరించారు.ఆరడుగుల బుల్లెట్టు బావ బిల్లా ఎక్కడ తనకు ఎక్కడ ఎసరు పెడతాడో అని కేటీఆర్ అమెరికా పర్యటన అర్ధాంతరంగా ముగించుకొనీ వచ్చి గాయ్ గాయ్ గతరగత్తర అవుతున్నారని విమర్శించారు. కోటి ఎలుకలను తిన్న జంగపిల్లి వచ్చి ఎలుకలు మంచివే వాటిని ఏమనద్దు అనే రకం కేటీఆర్ అని మండిపడ్డారు.ఆరడుగుల బుల్లెట్టు అనుకునే బిళ్ళ ముందు దమ్మీ అయినవ్ ఎగబడి తిరుగుతూ ఆగమాగం అవుతున్న నిన్ను చూసి ప్రజలే ఈ దమ్మి గానికి దూకుడు,దురుసుతనం ఎక్కువ అని అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. కలెక్టర్, ప్రభుత్వాధికారులపై అటాక్ చేయండి అని తరచూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే తత్వం నీదని పేర్కొన్నారు. నీ సొంత జిల్లా సిరిసిల్ల కలెక్టర్ ను వాడు వీడు అని నోటికి వచ్చినట్లు మాట్లాడే కుసంస్కారివి నువ్వా..నీతులు మాట్లాడేదని మండిపడ్డారు. సింపతి కోసం శ్రీకృష్ణ జన్మస్థానానికి ఎప్పుడు ఎప్పుడు పోదామా అని ఎదురుచూస్తున్న విషపురుగువి నువ్వు.. నీ కోరిక తీరే సమయం త్వరలోనే ఉందని అమెరికాలో ఇతర దేశాల్లో శిక్ష వేసినట్లు వేస్తే 1000 ఏండ్ల శిక్ష కూడా తక్కువే నువ్వు చేసిన పాపాలకు అని మండిపడ్డారు. తెల్లారి లెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హామీల గురించి నోటికి వచ్చినట్లు ఒర్రుతున్నతున్న వాగుడు దానివి నువ్వు.. అబద్దాలతో మీ బావ, మీ ఆరడుగుల బుల్లెట్టు మీ బావ, మీ చెల్లిని మించి డబ్బులు గిన్నిస్ రికార్డు కోసం తండ్లాడుతున్నావని విమర్శించారు. నువ్వా కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడేది, నీకు ఆ అర్హత లేదని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళు న్నదని రాజేందర్ రావు పేర్కొన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి లక్ష కోట్లు కాలేశ్వరం మీద అగ్గిపెట్టిన దొంగ సన్నాసులు మీరు కాదా అని ప్రశ్నించారు. ఒక్క చుక్క కాలేశ్వరం నుంచి రాకుండా దేశంలోనే అత్యధిక వరి పంట పండిన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పాలన వల్ల కాదంటే బేవర్స్ గాళ్లను ప్రజలు చెప్పు తీసుకొని కొడుతారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రెచ్చగొట్టి వందలాది మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న రాక్షసులు మీరు అని ప్రశ్నించారు. బాధతో తెలంగాణ తపనతో ఇతర కారణాలతో తనువు చాలించిన వారి శవాల మీద గులాబీ కండువా కప్పి సంబరపడ్డాళ్ళు మీరు కాదా అని ప్రశ్నించారు. ఇవాళ మళ్లీ శవ రాజకీయాలు చేయడానికి, శవాల మీద పేలలేరుకోవడానికి ప్రజల ముందుకు వస్తున్నారని మండిపడ్డారు. మీ వైఖరిని చూసే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే గోడకేసి కొట్టారని, ఇప్పుడు అదే పాత రాగం ఎత్తితే చాకలి బండకేసి ఉతుకుతారు జాగ్రత్త.. కేటీఆర్ అని వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు.

కలెక్టర్ ను వాడు వీడు అంటావా కుసంస్కారి..

నేను డమ్మీ క్యాండిడేట్ అయితే మీ డైనమైట్ క్యాండిడేట్ వినోద్ కుమార్ ఎందుకు మూడో స్థానంలో కులబడ్డాడు.

కేటీఆర్ నీకు ఒక ఛాలెంజ్..

వినోద్ కుమార్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రయోగించి చూడు..

మూడో స్థానంలో ఉంటాడా.. ఆస్థానం నుంచి జారూతాడో చూద్దాం..

కేటీఆర్ నువ్వు చేసిన పాపాలకు 1000 ఏండ్ల జైలు శిక్ష వేసిన తక్కువే..

నిబద్ధత కలిగిన నాయకుడు పోటు ప్రసాద్

- ఆయన అకాల మరణం బాధాకరం

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి

తెలుగు వెలుగు ప్రతినిధి

ఖమ్మం : రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకుల్లో పోటు ప్రసాద్ ఒక్కరని ఆయన అకాల మరణం తనను కలిచి వేసిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ప్రస్తుతం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఆయన ఆ పార్టీ తరుపున అనేక ప్రజా సమస్యల పై పోరాడి విజయం సాధించారని కొనియాడారు. పోటు ప్రసాద్ మరణం సీపీఐ పార్టీతో పాటు ఆయన్ను అభిమానించే అన్ని వర్గాలకు లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE CUM ASSISTANT SESSION JUDGE COURT, MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI

Succession O.P.NO. 40 of 2024

BETWEEN

1. Mrs. Baditha. Bhargavi, W/o Late Meka Sameeru Babu age about 35 years, Occ: Private Job, R/o H. No. 6-54/1B, Madura Nagar Colony, Nagaram, Keesara Manda, Medchal-Malkajgiri District,
Telangana State - 500083
Cell No: 8977323996

..Petitioner

AND

1. The Manager
State Bank of India, Ramahcnadra Nagar Branch,
48-16-19, Mahanadu Road, Juna Nagar,
Andhra Pradesh - 520010

2. The Manager,
HDFC Asset Management Company Limited,
New Equity Shares, 3, 22/4, G98J + 85W, Kolan Veera Reddy Comple, Cplx, Reddy's Avenue, Madhura Nagar, Nizampet, Hyderabad, T.G-90

3. Smt. Meka Rema Devi, W/o M. Satyanarayana, Aged about 60 Years, Occ: Housewife, R/o Flat No, VCR Easte, Ashok Nagar, Vijayawada, A.P-520007

4.To Whome so ever is concern ...Respondents

PETITION FOR THE GRANT OF SUCESSION CERTIFICATE U/SEC. 372 OF THE INDIAN SUCCESSION ACT 1925

1. DESCRIPTION OF THE PETITIONER: That the description and address of the Petitioner for the purpose of service of notices, process etc., is Mrs. Baditha. Bharghavi, W/o Late Meka Sameer Babu, Age about 35 years, Occ: Private Job, R/o H. NO. 6-54/1B, Madhura nagar Colony, Nagaram

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE CUM ASSISANT SESSIONS JUDGE AT MALKAJGIRI

SUCCESSION O.P.NO. 40 OF 2024

BETWEEN

Mrs. Baditha. Bhargavi
...PETITIONER

AND

The Manager of SBI & 2 Others
..RESPOINDENT

SUIT FOR SEEKING FORGRANT OF SUCESSION CERTIFICATE U/SEC.372 OF SUCEESION ACT 1925.

Filed on 18-11-2024

Filed by:

M/S SHAIK KARIMULLA
K. SATHEESH
ADVOCATES

#1-10-28-274/3, NEAR Medchal-Malkajgiri District, Opp: Sri Venkateswar Swamy Temple, Kushaiguda, Medchal-Malkajgiri District, TG. - 500062
CELL No: 9848395916.
Email: kssadv07@gmail.com

COUNSEL FOR THE PETITIONER

ఈవీఎంలపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కె. ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మసనం కొట్టి వేసింది

మెదక్, నవంబర్ 27:(తెలుగు వెలుగు ప్రతినిధి),

జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి, ఈవీఎంల ట్యాంపరింగ్‌కు సంబంధించిన వాదనలను తిరస్కరించింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించడం తగదని స్పష్టం చేసింది.

"ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు. కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాదు." అని ధర్మాసనం వ్యాఖ్యానించింది:ఈ తీర్పు...ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ విషయాన్నీ రాష్ట్ర ఎన్నికల అధికారి వివిధ ప్రచార మాధ్యామాలు , మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి ఈవీఎంల పైన అవగాహన కల్పించాలని సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట లో బుధవారం,ఉదయం ఏడు గంటల ప్రాంతాన జమ్మికుంట నందు బ్లూ కోట్ సిబ్బంది విధులు నిర్వహించుకొని పోలీస్ స్టేషన్ కు వస్తున్న క్రమంలో ఎఫ్.సి.ఐ దగ్గరకు వచ్చేసరికి ఇసుక ట్రాక్టర్లు చెక్ చేయగా వాటి పేపర్లు లేనందున రాచపల్లి రమేష్ (విలాసాగర్) అనునతనపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి తెలిపారు.



పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందించిన

మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్, నవంబర్ 27:(తెలుగు వెలుగు ప్రతినిధి),

హవెలిఘూపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పుస్తె మట్టెలను హవెలి ఘనపూర్ గ్రామ మాజీ సర్పచ్ మేకల . సునీత సాయిలు ద్వారా వధువు పెళ్ళికి కు పుస్తెమట్టెలు పంపించారు. బుధవారం నాడు మాజీ సర్పంచ్ మేకల సునీత సాయిలు పూసల లక్ష్మి కృష్ణ దంపతుల కూతురు వధువు హేమలత కు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా హవెలిఘనపూర్ గ్రామం తరపున మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్రారెడ్డి, కమ్మరి ఆంజనేయులు, గుండ సత్యనారాయణ,కుమ్మరి శేఖర్,మన్నె శ్రీనివాస్, పోచెందర్,శ్రీకాంత్, నాగరాజు,ఎరుకల కుమార్, కల్ల అరవింద్, పూసల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



నూతన జిల్లా డిఆర్ఓగా భుజంగరావు బాధ్యతల స్వీకరణ

జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఆర్ఓ భుజంగరావు

శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి

మెదక్, నవంబర్ 27:(తెలుగు వెలుగు ప్రతినిధి),

బుధవారం మెదక్ జిల్లా డిఆర్ఓగా నియామకమైన భుజంగరావు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా డిఆర్ఓగా ప్రభుత్వం నియమించింది అని తెలిపారు.రెవిన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓకి సంబంధిత అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో మరింత మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించాలి

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి తెలంగాణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో మరింత మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, తిరుమలకి తెలంగాణ నుండి వచ్చే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, వారి దర్శనం కోసం ప్రత్యేక కేటాయింపులు, సదుపాయాలు అవసరమని సూచించారు. భక్తులకు వెయ్యి నెంబర్ల కోటాను పెంచడం, ప్రత్యేక దర్శనం టోకెన్లు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో సహకరించి, భక్తుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

కేజీబీవీ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.

కేజీబీవీ విద్యాలయాల్లో చిల్డ్రన్ కేర్ టేకర్ లను నియమించాలి.

టీఎస్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

టీ ఎస్ యూ టీ ఎఫ్ అధ్యక్షతలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగు దశలవారీగా చేపట్టు నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం శంకరపట్నం మండల కస్తూర్బాగాంధీ బాలికా (కేజీబీవీ)విద్యాలయంలో భోజన విరామ సమయంలో సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, యూటీఎఫ్ నాయకులు నిరసన తెలిపారు..ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) నాయకులు ఎం.ఏ.ఖాద్రీ, బోడ శ్రీనివాస్,ఎండి.అలీం, ఎల్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ....కేజీబీవీ ఉపాధ్యాయ,ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.సమాన పనికి సమాన వేతనమని మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.చాలిచాలని జీతాలతో,జీవితాలు గడుపడం రోజు రోజుకు భారం అవుతుందని, నిత్య అవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని పని భారం ఎక్కువ అవుతున్నా జీతాలు పెరుగటం లేదని ఉపాధ్యాయులు ఉద్యోగులు వాపోయారు.ఏళ్ల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని,విద్యాలయాల్లో చిల్డ్రన్ కేర్ టేకర్ లను వెంటనే ప్రభుత్వం స్పందించి నియమించాలని అన్నారు.భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నారని పేర్కొన్నారు.....యూటీఎఫ్ నాయకులు. శంకరపట్నం.

రాజారాంతాండ లో ఉచిత పశు వైద్య శిభిరం

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 27

నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరుధిలోని రాజారాంతాండలో బుధవారం రోజున జిల్లాపశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో ఉచిత పశువైద్య శిభిరం మరియు మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల పశువైద్యాధికారి డాక్టర్ ముస్తాక్ గోపాల మిత్ర సూపర్ వైజర్ పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ముస్తాక్ పశు పోషకులకు పశువుల పోషణ పై అవగాహన కల్పించారు. కాలాను గుణంగా వచ్చే వ్యాదులు నివారణ టీకాలు గురుంచి తెలిపారు. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి మాట్లాడుతూ స్థానిక గోపాల మిత్ర ధ్వారా చేపట్టిన కృత్రిమ గర్భాదారణ ధ్వారా జన్మించిన మేలు జాతి దూడలను ప్రదర్శించి గోపాల మిత్ర సేవలు మరియు దూడల పోషణ గురుంచి వివరించారు. ఈ సందర్భంగా రాజారాం తాండలో 12 పశువులకు గర్భస్త పరీక్షలు 8 పశు వులకు సాధారణ చికిత్సలు.2 పశువులకు గర్భస్థ టీకాలు 24 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ముస్తాక్. సూపర్ వైజర్ తుక్కా రెడ్డి మరియు గోపాల మిత్రలు,జాదవ్ మోహన్. మోహినొద్దీన్. రైతులు పాల్గొన్నారు

ఫుడ్ సేఫ్టీ పై అధికారులు దృష్టి సారించి, విస్తృత తనిఖీలు చేయాలి

నాణ్యత, శుభ్రత లేని నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు

రాష్ట్రంలో చాలా చోట్ల కలుషిత ఆహారం తిని అస్వస్థత గురవుతున్న విద్యార్థులు

పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లను,హాస్టల్లో వార్డెన్ లను విద్యార్థుల ఆహార భద్రతపై బాధ్యులను చేయాలి.

ఎన్ హెచ్ ఆర్ సి నారాయణపేట జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 27)

పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం అమలులో గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భద్రతపై తనిఖీ అధికారులు దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నారాయణపేట జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్కారు ఆధీనంలో నడిచే హాస్టళ్ళు, గురుకులాలలో ఆహార భద్రతను పట్టించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రుల పాలవుతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మధ్యకాలంలో నారాయణపేట జిల్లా మాగనూరు బడిలో మధ్యాహ్న భోజనం వికటించి రెండుసార్లు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంపై పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు చేయడం వల్లే ఇలాంటి సంఘటనలు ఉద్భవిస్తున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. హాస్టళ్ళు, గురుకులాలు, మరియు పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన విషయాలపై జిల్లా కలెక్టర్లు తరచుగా తనిఖీ చేయాలనే ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ వారు సక్రమంగా తనిఖీ చేయలేకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఆయన అన్నారు. నిజానికి హాస్టల్లు, గురుకులాలలో పెట్టే ఆహారాన్ని వార్డెన్లు, ప్రిన్సిపాల్ లు ముందుగా తిని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలి అలాగే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రుచి చూసి విద్యార్థులకు పెట్టించాలి కానీ ఇలాంటి తనిఖీలు ఎక్కడ జరగడం లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యత, శుభ్రత లేని ఆహార పదార్థాలను అందిస్తున్న యాజమాన్యాలపై ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి హేమ సుందర్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపల్లి సువర్ణ, మమ్మద్ మైనుద్దీన్, సంయుక్త కార్యదర్శి మసి పవన్, ప్రచార కార్యదర్శి కుర్వ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు... కళాశాలలో సదుపాయాలను కల్పించాలని వినతి పత్రం అందజేశారు... కళాశాలలో 200 వందల డ్యూయల్ డేస్క్ బెంచీలు, అదనపు తరగతి గదుల సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు... సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ %జూ=% నిధులు సాధ్యమైనంత త్వరగా సమకూరుస్తామని హామీ ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సునీత తెలిపారు .. కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోతుగల్లులో చెలరేగిపోతున్న ఇసుక మాఫియా ముఠా

-ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నదేవరు

-నెల వారీగా ఇసుక మామూళ్లను వసూలు చేస్తున్న ఆ కథానాయకుడేవరు ..?

-ఈ ఇసుక మాఫియా ముఠాకు అధికార పార్టీ నాయకుడి అండదండలున్నాయా..?

-ఇసుక దందాను అరికట్టకపోతే..భూగర్భ జలాలు అడుగంటుకుపోయే ప్రమాదం

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి..ఇసుక అక్రమ దందాను అరికట్టాలి

-రైతులు, మండల ప్రజల విజ్ఞప్తి

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 27)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో ఇసుక మాఫియా చెలరేగిపోతున్నప్పటికీ..చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోతుగల్లు గ్రామ సమీపంలోని చలివాగు నుండి రేయింపవళ్ళు ఇసుకను తోడేస్తున్నట్లు సమాచారం. సులువుగా డబ్బులు సంపాదించుకోవాలనే లక్ష్యంతో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ఇసుక ట్రాక్టర్ యజమానులు మాఫియా ముఠాగా ఏర్పడి యాథెచ్చగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారని, మండలంలోని కొంతమంది ఈ ఇసుక దందాను ప్రోత్సహిస్తుంటే..అక్రమ ఇసుక దందా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందని మండలంలో ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ఇసుక దందాకు నెలవారిగా మామూళ్లను వసూలు చేస్తున్న ఓ కథానాయకుడి పర్యవేక్షణలో ఇసుక దందా కొనసాగుతున్నట్లు సమాచారం. అలాగే ఈ ఇసుక మాఫియా ముఠాకు అధికార పార్టీకి చెందిన నాయకుల అండదండలున్నాయా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించకపోతే వానాకాలం పంటల సీజన్ పూర్తయి..వేసంగి పంటలకు సిద్ధమవుతున్న రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. కాబట్టి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, అధికార యంత్రాంగం స్పందించి మండలంలోని అక్రమ ఇసుక దందా వ్యాపారాన్ని అరికట్టి రైతులకు సాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి.

బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్...

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో, విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇచ్చేందుకు అనేక కళాశాలలు నిరాకరిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్లు కళాశాలలో ఇవ్వని కారణంగా పై చదువులు చదువుకోలేని పరిస్థితుల్లో అనేకమంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల లో అలసత్వం ప్రదర్శిస్తూ , విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని , లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఆందోల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజా నరసింహ

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-26, నవంబర్

నియోజకవర్గంలోని 13 రోడ్ల అభివృద్ధికి ఇటీవల ప్రభుత్వం సుమారు ?25.08 కోట్లు కేటాయించింది. ఇందులో కోడూరు నుంచి కొండారెడ్డిపల్లి వరకూ వేయనున్న 3 కిలోమీటర్ల రోడ్డు పనులకు కోడూరు వద్ద, మాసాన్‌పల్లి నుంచి డాకూర్ పీడబ్ల్యూ రోడ్డు వరకూ వేయనున్న 3.4 కిలోమీటర్ల రోడ్డుకు మాసాన్‌పల్లి వద్ద, రోళ్లపాడు నుంచి జడ్పీ రోడ్డు వరకూ 2 కిలోమీటర్ల రోడ్డు పనులకు రోళ్లపాడు వద్ద మంత్రి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రోడ్ల అభివృద్ధితో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుందన్నారు. వీలైనంత వేగంగా పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీపడొద్దని ఆదేశించారు.ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యం, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఏడాదికాలంలో ఆందోళ్ నియోజకవర్గంలో సుమారు 600 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గానికి కొత్తగా నర్సింగ్ కాలేజ్, 150 బెడ్ల హాస్పిటల్ తీసుకొచ్చామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ?10 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తున్నామని, రుణమాఫి చేశామని, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, గ్యాస్ సిలిండర్ ?500కు అందజేస్తున్నామని తెలిపారు. వడ్లకు క్వింటాకు ?500 చొప్పున బోనస్ ఇచ్చి, రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే సుమారు 54 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని మంత్రి తెలిపారు.

కలెక్టర్,డీఈవో లపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు.

హైకోర్టు ఉత్తర్వులను ఉద్దేశ పూర్వకంగా

పెడ చెవిన పెట్టిన కలెక్టర్ డీఈవో...

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం వేగురుపల్లి పాఠశాల కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య ను విధుల నుండి "సస్పెండ్" చేయడం తో తెలంగాణ హైకోర్టు ను ఆశ్రయించడం జరిగింది.స్పందించిన తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల గడువు లో తిరిగి పునర్: నియామకం (రీ ఇన్ స్టిట్యూట్) చేయాలంటూ ఆదేశాలను జారీ చేసింది.హైకోర్టు ఉత్తర్వులను తుంగలో తొక్కి పైశాచిక ఆనందం పొందడం తో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం తో పాటు గా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి, జిల్లా విద్యా శాఖ అధికారి (డీఈవో) సి.హెచ్.వి.ఎస్. జనార్ధన్ రావు, మానకొండూర్ ఇన్ చార్జీ యం.ఈ.ఓ. మియాపురం మధుసూధనాచారీ లపై హైకోర్టు లో "కోర్టు ధిక్కరణ కేసు" నమోదు చేసినట్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య తెలిపారు."సస్పెన్షన్" ఎత్తివేసి పునర్నియామకం చేయాలంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసి నాలుగు వారాలు గడువు పూర్తి అయి ఆరు వారాలు దాటిన...కోర్టు ఉత్తర్వులను సదరు అధికారులు కాలయాపన చేయడం గమనార్హం.కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి, డీఈవో జనార్ధన్ రావు, మానకొండూర్ ఇన్ చార్జి ఎంఈఓ మియాపురం మధుసూధనాచారీ ల నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనం గా భావించవచ్చు.హైకోర్టు ఉత్తర్వులను ఉద్దేశ పూర్వకంగా పెడ చెవిన పెట్టారని.ఇచ్చిన గడువు ముగిసిన తరువాత హైకోర్టు లో "కోర్టు ధిక్కరణ కేసు" రిజిస్టర్ అయినది..

PRIMARY DETAILS		
Main Number	CC 2532/2024	SR Number
CNR No.	HBHC010643952024	
Petitioner	RAM RAJAIAH	Respondent
Petitioner Advocate	AMBALA RAJU	Respondent Advocate
Case Category	-	District
Filing Date	26/11/2024	Registration Date



Government Pleader submits that the Regional Authority will review the petitioner's suspension in terms of the aforesaid G.O., and pass appropriate orders in accordance with law.

5. Having regard to the submissions made by the learned counsel for respective parties, the Writ Petition is disposed of directing the respondents to review the petitioner's suspension in terms of G.O.Ms.No.578, General Administration Department, dated 31.12.1999, and pass appropriate orders thereon, strictly in accordance with law, as expeditiously as possible, preferably within a period of four (04) weeks from the date of receipt of a copy of this order, and communicate a copy thereof to the petitioner.

Miscellaneous applications, if any, pending in this writ petition, shall stand closed. No costs.

SD/-A.V.S. PRASAD
ASSISTANT REGISTRAR
SECTION OFFICER

//TRUE COPY//

To,
1. The Principal Secretary, Education Department, Secretariat, Hyderabad
2. The District Collector, Karaimnagar District, TS.
3. The District Educational Officer, Karaimnagar District, TS.
4. The Mandal Educational Officer, Manakondur, Karaimnagar District, TS.
5. One CC to SRI. VIJAY KUMAR PANUGANTI Advocate [OPUC]
6. Two CCs to GP FOR SERVICES I High Court for the State of Telangana. [OUT]
7. Two CD Copies

ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు భద్రత చర్యలపై పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం.

కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్.

సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్వాయ్ ఐ.ఏ.ఎస్.

(తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 27)

కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు గురువారంనాడు పలు శాఖల అధికారులతో ట్రాఫిక్ నియంత్రణ , రోడ్డు భద్రతా స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరు, కూడళ్ల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు కొరకై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖతో పాటు, ఆర్ అండ్ బి , హెచ్.కె.ఆర్, ట్రాన్స్పోర్ట్ శాఖ , ఆర్ టి సి , స్మార్ట్ సిటీకి చెందిన ఎం. ఎస్. ఐ. సంస్థ ల అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. అదే విధంగా రోడ్డు భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు శాఖల వారీగా అధికారులతో చర్చించారు.శాఖల వారీగా పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ట్రాఫిక్ సమస్యలను నియంత్రించుటకు సహకరించాలని కోరారు. కరీంనగర్ లోని ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలన్నారు. సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. యూ టర్న్ ల వద్ద బ్లింకింగ్ సోలార్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు మొత్తం లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. ఫుట్ పాత్ ల ఆక్రమణ తొలగింపు , పార్కింగ్ స్థలాల గుర్తించి కేటాయించడం , కూరగాయల, పండ్ల మార్కెట్ ను వేరే చోటుకు మార్చడం , యూటర్న్ ల ఏర్పాటు మరియు అవసరమైన చోట్ల జీబ్రా లైన్స్ , స్టాప్ మార్కింగ్స్ ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని

మున్సిపల్ కమీషనర్ ని కోరారు. రోడ్డు మరమ్మత్తులు , అవసరమైన చోట యూ టర్న్ ల ఏర్పాటు మరియు అవసరమైన చోట్ల రోడ్డు మధ్యలో గల డివైడర్ ని తొలగించడం వంటి సమస్యలు పరిష్కారించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. స్థానిక బస్ స్టాండ్ ఇన్ గేట్ వద్ద గల కార్గో ఆఫీస్ వలన వాహనాలు అధిక సంఖ్యలో ఆగి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నందున ఆఫీసును బస్ స్టాండ్ ఆవరణలో రోడ్డు కి కొంత లోపల వైపు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మరియు బస్ స్టాండ్ లో గల సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్టీసీ అధికారులను కోరారు.కార్యక్రమంలో ఏసీపీ లు స్వామి , మాధవి ,లచ్చి రెడ్డి డి ఈ ఈ మున్సిపల్ , బి మధు ఏఈఈ (ఆర్ అండ్ బి) , సురేష్ ఆర్ టి సి ఏటిఎం, సందీప్ స్మార్ట్ సిటీ అభివృద్ధి సంస్థ ప్రతినిధి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష

ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు...

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష లాంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు అన్నారు. తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత అధ్యయన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం రోజున కరీంనగర్ లోని స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృత భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని ,దేశానికి తలమానికంగా చెప్పే రామాయణ,మహాభారత, పురాణైతిహాసాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతం అమృత భాష అని, భారతీయ సంస్కృతికి మూలం అని చెప్పారు.విదేశాల్లో సంస్కృత వైజ్ఞానిక గ్రంథాల అధ్యయనము పరిశోధన జరుగుతోందని, విదేశీయులు ఎందరో సంస్కృతం నేర్చుకోవడానికి మొగ్గు చూపెడుతున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి మాట్లాడుతూ సంస్కృతాన్ని కేవలం మార్కుల కోసం కాకుండా వైజ్ఞానిక గ్రంథాలని అధ్యయనం చేయడానికి నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు, సంస్కృత భాషాభిమానులు కళాశాలలోని సంస్కృత అధ్యయన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఇట్టి కార్యక్రమంలో తెలుగు భాషా అధ్యక్షులు డాక్టర్ ఎం లక్ష్మణరావు , కేంద్ర శిక్షిక లెక్కల రమ , తెలుగు ఉపన్యాసకులు తిరుపతి, పరిమళ, శ్రీలత, స్వరాజ్యం లతో పాటు ఉపన్యాసకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఎంటి-పైలట్లు నియామకాలకు ఆహ్వానం

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-

ఈఎంటి-పైలట్లు నియామకాలకు ఆహ్వానం సంగారెడ్డి ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు అనగా ఈఎంటి ఉద్యోగాలకు ఉద్యోగాలు నియామకాల కోసం ఈనెల 29 %ష్ట ఝ్ఫవ ఖీతీఅఝ్ఝఎ% వ తేదీన రోజున ఇంటర్వ్యూలు జరగనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా అయిన ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ తెలిపారు ఈ ఇంటర్వ్యూలు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోని 108 ఆఫీసులో కార్యాలయంలో జరగబడును ఇట్టి ఇఎంటి పది పోస్టులకు గాను కనీస అర్హత అయిన బీఎస్సీ నర్సింగ్ బీఎస్సీ లైఫ్ సైన్స్ జిఎన్ఎమ్ బీఎస్సీ ఎమ్మెల్సీ డిఎంఎల్టి బి ఫార్మసీ అర్హత గల అభ్యర్థులు హాజరు కాగలరు వయస్సు 20 నుంచి 35 సంవత్సరాల వరకు ఉండాలని తెలిపారు

శైలజ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేసియా,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

ఏ ఐ టీ యూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 27

ఫుడ్ పాయిజన్ తో మరణించిన శైలజ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు.బుధవారం రోజున విద్యార్థి,యువజన సంఘాలు కలెక్టర్ కార్యాలయంలో ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే శైలజ మృతి చెందిందని,నిర్లక్ష్యం వహించిన డిటిడిఓ రమాదేవి,ఏ టీ డబ్ల్యూ లను వెంటనే సస్పెండ్ చేయాలని,శైలజ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేసియా,ప్రభుత్వ ఉద్యోగం,5 ఎకరాల ప్రభుత్వ భూమి,ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కిడ్నీ ఇన్ఫెక్షన్ బాధితుడికి ఆర్థిక సహాయం

-లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన ప్రైవేట్ హాస్టల్స్ కమిటీ మెంబర్స్

-హాస్టల్ సభ్యులకు ఏ ఆపదొచ్చిన అండగా ఉంటాం

-ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 27)

హన్మకొండ హంటర్ రోడ్ లోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ హాస్టల్ యజమాని రవీందర్ కుమారుడు కిడ్నీ ఇన్ఫెక్షన్ వలన ఆపరేషన్ చెయ్యడానికి డబ్బులకు ఇబ్బంది పడుతుండగా..హాస్పిటల్ ఖర్చుల కోసం నగరంలోని ప్రవేట్ హాస్టల్స్ తరుపున బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పొలిటికల్ వైబ్స్ టీవీ సీఈఓ పుప్పాల రజనీకాంత్ ల ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయలను వారికి ఆర్థిక సహాయంగా అందివ్వడం జరిగిందని ప్రైవేట్ హాస్టల్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రవీందర్ హంటర్ రోడ్ లో ఒక చిన్న ప్రవేట్ బాయ్స్ హాస్టల్ పెట్టుకొని జీవనం గడుపుతుండగా..అతని కుమారునికి గతంలో కిడ్నీ ఆపరేషన్ చెయ్యగా 4 లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని, ఇప్పుడు మరొక ఆపరేషన్ అవసరం ఉండగా దానికి 3 లక్షల ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. మానవతా దృక్పథంతో స్పందించిన నగరంలోని తోటి ప్రైవేట్ హాస్టల్స్ సభ్యుల ద్వారా రూ: 90,000/- ఆర్థిక సహాయం చెయ్యగా, కూడా మాజీ చైర్మన్, మాస్టర్జీ విద్యా సంస్థల చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు రూ: 10,000/- ఆర్థిక సహాయం చేశారని మొత్తం రూ: 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరిగిందని ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచగిరి రతన్ కుమార్, గొర్రె కృష్ణ, కురిమిళ్ల శ్రీనివాస్, కూడికండ్ల భాస్కర్, మధుసూదన్ రాజ్, మనోహర్, బోయిన చంద్రమౌళి, చిరంజీవి, మోడం కవిత, రోజా, లక్ష్మి యాదవ్, దివ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్నా

డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 27

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల చాప్ట. కె గ్రామానికి చెందిన యువ నాయకులు విఠల్ వివాహ వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా నూతన వధూ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో నాయకులు రాజు పటేల్.ఈశ్వరప్ప.శివాజి పటేల్.అంజిరెడ్డి పి ఎస్ సి ఎస్ వైస్ చేర్మెన్.నావనాథ్.జానీ పటేల్. మారుతీ రావ్.నాయకులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాల ఆకస్మికంగా తనిఖి చేసిన సంగారెడ్డి ఆర్ డి ఓ.

కంది తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-

కంది మండలం లో కంది లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మధ్యహన్నా భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు చదువు విషయం లో కానీ భోజనం విషయంలో ఏవైన లోపాలు ఉంటే చెప్పండి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా కంది మండలం కు సంబంధించిన కుల గణన డేటా ఎంట్రీ పరిశీలించారు. తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చెయాలి అని ఆపరేటర్లకు సూచనలు చేసారు.ఈ కార్యక్రమం లో కంది తహసీల్దార్ విజయలక్ష్మి , కంది మండల ఎంపిడి శ్రీనివాస్ , ఎంపిఓ మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ , కంది మండల తహసీల్దార్ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు

విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్న మధ్యాహ్న భోజన పథకం.

నాణ్యమైన ఆహారం అందించకుంటే ఆందోళన తప్పదు...

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజనంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్థుల పాలిట మధ్యాహ్న భోజనం శాపంగా మారుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు.బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం వసుదలపై హుజురాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆయన మాట్లాడారు. గడిచిన వారం రోజుల నుంచి గురుకులాలతో పాటు మధ్యాహ్న భోజనం తో చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10 తరగతి చదువుతున్న నిత్యశ్రీ అనే విద్యార్థిని పాఠశాల నిర్లక్ష్యంతోనే మరణించిందని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై లక్ష ఇరవై ఐదు వేలు వెచ్చించి వారికి నాణ్యమైన విద్యతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు.నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని కూడా హైకోర్టు మొట్టికాయలు వేసిన మార్పు రావడంలేదని అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం దళితులు, బీసీలు ఉంటారని ప్రభుత్వంపై నమ్మకంతో విద్యార్థులను పాఠశాలలు చేర్పిస్తే ఇలా చేయడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు.మధ్యాహ్న భోజనం సరిగా లేదని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కు కూడా స్వయంగా చూపించమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలపై నివేదిక తీసుకొని వెంటనే నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాస్ ఆడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారి సోదరుని కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నా

ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 27

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారి సోదరుడు ఏనుముల జగదీశ్వర్ రెడ్డి గారి కుమార్తె వివాహం హైదరాబాదులోని శంషాబాద్ లోని జి.యం.ఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొనీ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు యం.జైపాల్ రెడ్డి మాజీ డీసీసీబీ చైర్మన్ తదితర నాయకులు పాల్గొన్నారు

సాంకేతిక పరిజ్ఞానం

(సి ఇ ఐ ఆర్ పోర్టల్)తో 50 సెల్ ఫోన్ల స్వాధీనం...

బాధితులకు అప్పగింత హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని (సీఈఐఆర్ పోర్టల్) ఉపయోగించి సుమారు 50 ఫోన్లు కనిపెట్టి బుధవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఫోన్లు తిరిగి బాధితులందరికీ అందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ సెల్ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుంటే దొంగిలించిన ఫోన్లతో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే ఆస్కారం ఉంటుందని అన్నారు. సెల్ ఫోన్ లో ముఖ్యమైన డాటా ను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పోలీసులు తమకు ఫోన్లు తిరిగి ఇప్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. సెల్ఫోన్ బాధితులంతా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వరగంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్. రాజకుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్నగర్ లో జరిగే ప్రజాపాలన విజయోత్సభను
రైతు సభలను జయప్రదం చేయండి

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 30న మహబూబ్నగర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ కిసాన్ కాంగ్రెస్ చేనులను మరియు రైతులను కోరారు చింతకానిమండలం బస్వాపురం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ లో జరిగే బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుండి రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని రైతు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల్ని సమకూర్చడమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నదని, ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని అదేవిధంగా రైతు భరోసా కూడా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ యాంత్రికరణకు మరియు రైతు వ్యవసాయ సంక్షేమ అభివృద్ధి కోసం భారతదేశంలో మన రాష్ట్రంలోనే తొలిసారిగా రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సన్న రకం వడ్లకు కింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తున్నామని ఈ చొప్పున ఎకరానికి సుమారు పదకొండు వేల దాకా రైతుకు లబ్ది చేకూరుతుందని,ట్రాక్టర్లు ఇంకా వ్యవసాయ పనిముట్లకు కూడా రాయితీ కల్పిస్తామని రైతుని రాజు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములు అడ్డగోలుగా లాక్కొని ఈ రోజున మాయమాటలు చెబుతూ గిరిజనులను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని కమిషన్లకు కక్కుర్తి పడి కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని రాష్ట్రంగా అప్పుల రాష్ట్రంగా మార్చారని వడ్డీకి నెలకు 6500 కోట్ల రూపాయలు కట్టాల్సి వస్తుందని టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి వల్ల 20వేల కోట్ల రూపాయల విలవగల బియ్యం డబ్బులతో మిల్లర్లు ప్రభుత్వ సొమ్ముతో వ్యాపారం చేసుకుంటున్నారని అనర్హులకు కూడా రైతు భరోసా ఇవ్వటం వల్ల వేలకోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు నాయకులు గ్రామ కిసాన్ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన పాండురంగారావు షేక్ నానితదితరులు పాల్గొన్నారు

ఎంఈవో లు రోజుకో పాఠశాల సందర్శించాలి

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి కలెక్టర్ పమేలా సత్పతి...

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

తమ మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఎంఈఓలకు సూచించారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు.. అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. సరుకుల నిల్వ గది, రికార్డులు పరిశీలించి నాణ్యత పాటిస్తున్నారో.. లేదో చూడాలన్నారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు.వీలైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పాఠశాలకు రప్పించి వారి సమక్షంలో భోజనం చేయాలన్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని..మెనూ పాటించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు.విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు.విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీహెచ్ సీ వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు.ఉపాధ్యాయులు..పాఠాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓలకు సూచించారు.హాస్టల నిర్వహణపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు.డీఈఓ జనార్దన్ రావు, వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

సదాశివపేట మండల పరిధిలోని నిజాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు మణయ్య, ఉపాధ్యాయులు మార్తాండ రావు,సోమ లింగం, బుచ్చప్ప, మైసవోద్దీన్, సంగమణి, కృష్ణ,హరి, అంజాద్అలీ, విద్యార్థులు ధనుంజయ, పాండు, రవి,వాసవి,ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పోటు ప్రసాద్ మరణం నాకు తీరని లోటు.

కూనంనేని సాంబశివరావు.

తెలుగు వెలుగు ప్రతినిధి

ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఏఐటీసీ నాయకులు కామ్రేడ్ పోటు ప్రసాద్ అకస్మాత్తుగా వాకింగ్ లోనే 60 సంవత్సరాలు నిండకుండానే మరణించడం చాలా దురదృష్టకరం. రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ లో పనిచేసి విద్యార్థి ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా పోటు ప్రసాదు కీలకంగా పనిచేశారు. హైదరాబాదులో జరిగిన విద్యుత్ ఉద్యమం పోరాటంలో పోలీసుల దెబ్బలు, గుర్రాలతో తొక్కించి గాయపరిచినా ఆ రోజుల్లో ధైర్యంగా పోలీసులని ఎదుర్కొని అరెస్టయ్యారు. అలాగే భూ సమస్య పైన కామ్రేడ్ నారాయణ, కామ్రేడ్ రాఘవులు నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఖమ్మంలో భూ పోరాటంలో పాల్గొని పోలీసులతో దెబ్బలు తిని రక్తం కారుతున్నా వెనుతిరగకుండా నిలబడ్డాడు. కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరరావు, కామ్రేడ్ సిద్ది వెంకటేశ్వర్లు, కామ్రేడ్ చౌదరికి, నాకు అత్యంత సన్నిహితుడు. రాష్ట్ర పార్టీ సమావేశాలలో కీలకమైన అంశాల పైన చక్కగా విశ్లేషణ చేసి మాట్లాడే మేధావి కామ్రేడ్ పోటు ప్రసాద్. ఖమ్మంలో పార్టీ స్టడీ సర్కిల్ పెట్టి అనేకమందికి పార్టీ పట్ల, ఇతర విద్య అంశాల పట్ల అవగాహన కల్పించడంలో, ఇప్పటికీ విద్యార్థి యువజన సంఘాలకు దిశా దశ నిర్దేశించడంలో చురుకుగా పాల్గొంటున్నాడు. నల్గొండ జిల్లా రంగాపురం లో పోటు ప్రసాద్ గారు పుట్టారు.ఆయన తండ్రి రాఘవయ్య గారు అనేక సంవత్సరాలు జైలు జీవితం అనుభవించారు. అనేక కేసుల్లో ఇరికించబడ్డారు. పోటు ప్రసాద్ నాయనమ్మ ఎర్రమ్మ తెలంగాణ రజాకార్లు, పోలీసులు పెట్టిన బాధలకు ఊరు విడిచి ఆంధ్రాలో తల దాచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆమె చాకలి ఐలమ్మ లాగా వీర వనిత. వారి కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీని వదలకుండా ఉన్నారు. ఆస్తులు అన్ని కరిగిపోయినా ఉత్తమ కమ్యూనిస్టు గానే ఉన్నాడు ప్రసాద్. ఆయన అక్క పోటు కళావతి పార్టీలో కీలకంగా పనిచేస్తూ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా పనిచేసింది. మహిళా సమైక్య ఉద్యమంలో కీలకంగా పాత్ర పోషిస్తుంది. ప్రసాద్ అన్నా తమ్ముడు ఆయన మేనకోడలు అందరూ కూడా కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ యాక్టివ్ గా పాల్గొంటున్నారు. పార్టీ ఎలాంటి కార్యక్రమం చేసిన వారి కుటుంబం మొత్తం ముందుంటుంది. అటువంటి

ప్రసాదు రెండుసార్లు గుండె ఆపరేషన్ చేయించుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మునిగిపోయి చనిపోవడం బాధాకరం. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా పట్టుదలతో కర్తవ్య దీక్షతో నిర్వహించే ఉత్తమ కమ్యూనిస్టు పోటు ప్రసాద్. పుస్తకాలు చదవడం, విషయాలపై అవగాహన పెంచుకోవడంలో మంచి అధ్యయనశాలి. సైదాంతిక సమస్య వచ్చినప్పుడు చాలా గొప్పగా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఇతరులకు చెప్పి ఒప్పించడంలో ఎంతో నేర్పరి. పోటు ప్రసాద్ మరణం నాకు తీరని లోటు. ఆయనకు నా విప్లవ జోహార్లు. కూనంనేని సాంబశివరావు, శాసనసభ్యులు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల సంతాపం తెలియజేసిన

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు..

తెలుగు వెలుగు ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంతాపం ప్రకటించారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, శ్రామిక వర్గ పోరాటాలకు తీరని లోటని అభిప్రాయం వ్యక్తం చేశారు...

మండల ప్రజల తరఫున ధన్యవాదాలు.

శంకరపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

గోపగోని బసవయ్య గౌడ్...

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

మండల అభివృద్ధిలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలానికి ఎం,జి,ఎన్,ఆర్,ఎస్ నిధులను రూ,,3.07 కోట్ల రూపాయలను మండలంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం విడుదల చేసిన మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, బీసీ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కి మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ పేర్కొన్నారు..

500 రూపాయలు బోనస్ ఇచ్చినందుకు చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నరకం దాన్యానికి వెంటనే క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వడం తో కృతజ్ఞతలు తెలుపుతు పాలాభి శేఖం నిర్వహించిన నాయకులు,రైతులు..

తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 27

ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుంది.అందులో భాగంగానే రైతులకు సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించింది. ఇచ్చిన హామీ ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన మూడు రోజుల్లోనే సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారాని కూసుమంచి మండలం పాలేరు గ్రామానికు చెందిన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి, రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలేరు ఐకేపీ సెంటర్ నందు పాలభిశేఖం చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మరియి మండల నాయకులు ఏడవెల్లి రాంరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి కిసాన్ సెల్ బాదావత్ నరేష్, కొత్త పుల్లారెడ్డి, యడవెల్లి పుల్లారెడ్డి, చాపల నరేష్, బత్తుల నరసయ్య, బండ్ల వెంకట రెడ్డి బత్తుల ఉప్పయ్య, బత్తుల అంజయ్య,యడవెల్లి ఉపేందర్ రెడ్డి, బొజ్జ నర్సి రెడ్డి, గంధ్ర సోమిరెడ్డి, పందిరి దామోదర్ రెడ్డి,యడవెల్లి అనిల్ రెడ్డి మరియు మహిళ రైతులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల్లో ధాన్యం దోపిడిని అరికట్టాలి,
ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి

రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి..

ఎన్ హెచ్ ఆర్ సి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు

దుండ్ర కుమార్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి..

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 27)

భూపాలపల్లి టౌన్: ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పరి ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు అమ్మకానికి పోతే మిల్లర్లు ధాన్యంలో కటింగ్ ల పేరిట రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క కిలో కూడా కోత విధించడానికి వీలులేదని ఒక ప్రక్క ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్వింటాల్కు ఆరు నుంచి పది కిలోల వరకు కటింగ్ చేస్తూ మిల్లర్లు అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారని ఆయన అన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక చొరవ చూపి రైతులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తూ రైతులను దగా చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎఫ్ ఏ క్యూ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నప్పటికీ మిల్లర్ల వద్దకు పోయేసరికి మళ్లీ కోతలు విధించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న రైస్ మిల్లులను వెంటనే సీజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొంతమంది అవినీతి అధికారుల అండదండలతోటే మిల్లర్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని ఆయన అన్నారు. దేశానికి వెన్నెముక ఆయిన అన్నదాతలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని లీగల్ గా మిల్లులపై చర్యలు తీసుకునే విధంగా పోరాటం చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ విషయంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఆధ్వర్యంలో మిల్లర్ల బాగోతాలను బహిర్గతం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి కార్యచరణను రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే చాలా సమాచారం సేకరించామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర ముక్తేశ్వర్, జిల్లా ప్రచార కార్యదర్శి శిల్పాక నరేష్, పట్టణ అధ్యక్షులు ఇప్పకాయల రాధాకృష్ణ, రేగొండ మండల అధ్యక్షులు నాంపల్లి వినయ్, ఘనపూర్ మండల అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై కవిత మాట్లాడడం విడ్డూరం

-లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించింది కేసీఆరే:

వేముల మహేందర్ గౌడ్

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 27)

బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని, ఒక వ్యక్తిని చంపి వారికి సంతాపం తెలిపినట్లుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లను అన్యాయంగా తగ్గించిందే కేసీఆర్ అని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే నైతికత కవితకు లేదని, వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి పుణ్యం దక్కాలని తీర్థయాత్రలకు వెళ్లినట్లు ఆమె వైఖరి ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్టు ఏమైందని ఆయన ప్రశ్నించారు. పదేండ్లయినా ఈ లెక్కలు బయట పెట్టకుండా మోసం చేసి, ఇప్పుడు కుల గణనపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకే ఇవ్వాలని కోరారు. అదే విధంగా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీలకు వస్తున్న చైతన్యాన్ని చూసి విచ్ఛిన్నం చేయడానికి బీసీ రిజర్వేషన్లపై ఎమ్మెల్సీ కవిత హడావిడి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యక్తిని టీపీసీసీగా చేసిందని, కిషన్ రెడ్డి కంటే ముందు బీజేపీ బీసీ నేత బండి సంజయ్ ను స్టేట్ చీఫ్ గా చేసిందన్నారు. బీసీలు ఎప్పటికీ బీఆర్ఎస్ ను నమ్మరన్నారు. మీ పదేళ్ల పాలనలో బీసీల పట్ల మీరు చేసిన పాపాలు మరెవరు చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అన్యాయం చేసిన కవితకు బీసీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని నిరదీశారు. కవిత జైల్లో ఉండగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నేతలు తమిళనాడు వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న రిజర్వేషన్లను అధ్యయనం చేసి వచ్చారని, వారి నోళ్లను నొక్కి ఇప్పుడు మీరు ఎందుకు మాట్లాడుతున్నారని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. దళితులు, బీసీల గురించి మాట్లాడుతున్న మీరు మీ హయాంలో దళిత వ్యక్తి తాటికొండ రాజయ్య, బీసీ బిడ్డ ఈటల రాజేందర్ ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ ఎందుకు చేశారని నిలదీశారు.

అత్యాధునిక టెక్నాలజీ సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం చాలా సులభం.

మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్ లో లేదా మీ సేవ ద్వారా ఫిర్యాదు చేయండి.

సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు సీఈఐఆర్ అప్లికేషన్లో ఫోన్ వివరాలను ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలి.

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య.

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

దొంగిలించబడిన లేదా పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి సీఈఐఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ,దొంగిలించబడిన లేదా పోయిన మొబైల్ వెతికి పెట్టడానికి నూతనంగా ప్రవేశ పెట్టిన ఈ సీఈఐఆర్ అనే అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా మొబైల్ ఫోన్ లను వెతికి పట్టుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్ లో లేదా మీ సేవ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు సీఈఐఆర్ నందు అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ గురించి పోలీసు అధికారులు సిబ్బంది గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు..

(సీఈఐఆర్) పనిచేసే విధానం

టెలికాం మంత్రిత్వ శాఖా ఆద్వర్యంలో (సీఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ప్రవేశపెట్టింది.ఇందుకోసం %ఽషఽ.ఽవఅతీ.స్ర్శీజ.అఅ% వెబ్ సైట్ లో లాగిన్ కావాలి. అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేయాలి పోయిన ఫోన్ లోని నంబర్లు, ఐఏంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ-మెయిల్ ఐడి, ఓటిపి (ఓటీపీ) కోసం మరో ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుంది సంబంధిత ఐడి ద్వారా కోల్పోయిన

మొబైల్ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పని చేయకుండా చేస్తుంది. ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి ఆన్ బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది. ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని (సీఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీఈఐఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్లో సమాచారం నమోదు చేస్తే పోయిన మొబైల్ ఫోన్ త్వరగా దొరకడానికి అవకాశం ఉంటుందని మొబైల్ ని కోల్పోయిన బాధితులు ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా నమోదు చేయించుకోవాలి.

జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట.మధు సూదన్.

కొడిమ్యాల:నవంబర్27(తెలుగు వెలుగు)

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అక్టోబర్ 15 నుంచి జనవరి 15 వరకు కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన,ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన పథకాలు గ్రామ స్థాయిలో నమోదు చేస్తున్న తరుణంలో బుధవారం రోజున కొడిమ్యాల మండలం సూరంపేట గ్రామంలో జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఏదేని బ్యాంక్ లేదా పోస్టాఫీసులో ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈయొక్క భీమా నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ నమోదు చేయించడం జరిగింది. గంగారాం తండాకు చెందిన లొడ్య రాజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సురక్షా భీమా యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలు నామినీకి అందజేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో సిఎఫ్ ఎల్ కౌన్సిలర్లు శంకర్,నరేష్,బిసి పాయింట్ నిర్వాహకులు మురళి, వివిధ మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

సి ఈ ఐ ఆర్ విధానం ఉపయోగించి పోగొట్టుకున్న 162 ఫోన్ లను గుర్తించి బాధితులకు అప్పగించిన

కరీంనగర్ సైబర్ క్రైమ్ సెల్ పోలీసులు.

కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఇప్పటివరకు 1206 మంది బాధితులకు మొబైల్ ఫోన్ ల అప్పగింత..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)విధానం ఉపయోగించి పోగొట్టుకున్న 162 మొబైల్ ఫోన్ లను గుర్తించి, బాధితులకు బుధవారంనాడు అప్పగించామని కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొబైల్ ఫోన్ లలో గత సంవత్సరం నుండి ఈ నెల వరకు కోల్పోయిన మొబైల్ ఫోన్ లు ఉండడం గమనార్హం అన్నారు. సి ఈ ఐ ఆర్ ఆధునిక సాంకేతిక వినియోగం ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లు గుర్తించడం గతంలో కంటే సులభతరం అవడమే కాకుండా మంచి ఫలితాలను అందిస్తున్నదన్నారు.2023 ఏప్రిల్ నెలలో సి ఈ ఐ ఆర్ విధానాన్ని వాడుకలో తీసుకురావడం జరిగిందని, ఇట్టి విధానాన్ని ఉపయోగించి ఇప్పటివరకు కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా పోగొట్టుకున్న 1206 మంది మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధ్యులకు అప్పంగించటం జరిగిందని ఏసీపీ కాశయ్య తెలిపారు.సెల్ ఫోన్ లను కనిపెట్టేందుకు కృషి చేసిన అధికారులు సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు.కార్యక్రమం లో సైబర్ క్రైమ్ సెల్ %ఉ% సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ కాన్స్టెన్సీ ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి శాలువాతో సన్మానించిన

- బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

హైదరాబాద్, తెలంగాణ సెక్రటేరియట్లో దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలునాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి హోమ్ మినిస్టర్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి అడ్వాన్స్ గా కృతజ్ఞతా భావంతో హృదయపూర్వక అభినందనలు తెలిపిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా ఉమెన్స్ వింగ్ తెలంగాణ చైర్పర్సన్ నిర్మల రాణి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె వెంకటరెడ్డి గారు.

ట్రాన్స్‌జెండర్ల లకు ప్రత్యేక న్యాయ అవగాహనా సదస్సు

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు న్యాయ సేవా సదన్ సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ల లకు ప్రత్యేక న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది.
న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. వారి పట్ల ఉన్న హక్కులను వివరించారు లింగమార్పిడి వ్యక్తిని పుట్టినప్పుడు కేటాయించిన లింగంతో సరిపోలని వ్యక్తిగా నిర్వచిస్తుంది. ఇందులో ట్రాన్స్-మెన్ మరియు ట్రాన్స్-ఉమెన్, ఇంటర్‌సెక్స్ వైవిధ్యాలు ఉన్న వ్యక్తులు, లింగ-క్వీయర్‌లు మరియు కిన్నార్ మరియు హిజ్రా వంటి సామాజిక-సాంస్కృతిక గుర్తింపులు ఉన్న వ్యక్తులు ఉన్నారు. ఇంటర్‌సెక్స్ వైవిధ్యాలు అంటే పుట్టినప్పుడు అతని లేదా ఆమె ప్రాథమిక లైంగిక లక్షణాలు, బాహ్య జననేంద్రియాలు, క్రోమోజోమ్‌లు లేదా మగ లేదా స్త్రీ శరీరం యొక్క సాధారణ ప్రమాణం నుండి హార్మోన్లలో వైవిధ్యాన్ని చూపించే వ్యక్తి అని అర్థం. వివక్షకు గురి కాకుండా ఇలాంటి వాటి మీద అవగహన కలిగి ఉండాలి అన్నారు %అ%) విద్యబీ (%అఅ%) ఉపాధిబీ (%అఅఅ%) ఆరోగ్య సంరక్షణబీ (%అజ%) ప్రజలకు అందుబాటులో ఉన్న వస్తువులు, సౌకర్యాలు, అవకాశాలను యాక్సెస్ చేయడం లేదా అనుభవించడంబీ (%జ%) ఉద్యమం హక్కుబీ (%జఅ%) నివాసం, అద్దెకు లేదా ఆస్తిని ఆక్రమించే హక్కుబీ (%జఅఅ%) ప్రభుత్వ లేదా ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించే అవకాశంబీ మరియు (%జఅఅఅ%) లింగమార్పిడి వ్యక్తి సంరక్షణ. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, పోలీస్ శాఖ అధికారులు, సంక్షేమ శాఖాధికారి, పారా లీగల్ వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

జయన్న ఫౌండేషన్ సరిత జైపాల్ రెడ్డిల అధ్యక్షతలో ఉచిత కంటి వైద్య శిబిరంకు చక్కని స్పందన

ఉచిత కంటి శాస్త్ర చికిత్సకు 150 మంది తరలింపు...

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి సింగపూర్ కు చెందిన జయన్న ఫౌండేషన్ సరిత జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా ప్రజల నుండి చక్కని స్పందన లభించింది. సుమారు 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి చుక్కల మందులు ఉచితంగా అందజేశారు. కంటిలో శుక్లాలు కలిగి ఉన్న చిన్నచిన్న కురుపులు గడ్డలు కలిగి ఉన్న వారికి, శస్త్ర చికిత్స అవసరమైన వారిని 150 మందిని ఎంపిక చేసి వారందరిని రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాదులో కంటి ఆసుపత్రికి తరలించారు. గుడిపాటి సరిత వాహనాల ముందు కొబ్బరికాయ కొట్టి వాహన ర్యాలీని ప్రారంభించారు. వారందరికీ జైయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని, అంతేగాక వారికి భోజన సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకుడు గుడిపాటి సరిత- జైపాల్ రెడ్డి వివరించారు. త్వరలో హుజురాబాద్ మండలంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే మహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జయపాల్ రెడ్డి తెలిపారు.మండలంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని చీకటి మయమైన బతుకులలో వెలుగులు నింపుకోవాలని జయపాల్ రెడ్డి సూచించారు.

డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 తెలుగు వెలుగు :

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలి, కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలి. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి కంప్లైంట్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలి. ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి. సీసీటీవీ ల పైన ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీ ల ఏర్పాటుకు తోడ్పాడాలి.ఎప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ ల పైన ప్రత్యేక నిఘా పెట్టిలి. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకూడదు. నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలాని, పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ లు చేసి మంచి కండిషన్ లో పెట్టుకోవాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.అనంతరం జిల్లా ఎస్పీ కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యూ. రవీందర్ రెడ్డి, పరిగి, వికారాబాద్, తాండూర్ ఏ ఆర్, డీస్పీ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఆర్ ఐ లు,ఇన్స్పెక్టర్ లు, ఎస్ ఐ లు,ఆర్ ఎస్ ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

వివాహ వేడుకల్లో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 27

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం తొర్నాల్ గ్రామానికి చెందిన దోప్ప లింగారెడ్డి గారి కుమారుడు వివేకానంద రెడ్డి గారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ దత్త రెడ్డి పటేల్ సర్పంచ్ ఆర్ శివలింగప్ప. నిజానంద్ రెడ్డి పటేల్. ఎండి మోసిన్ ఆర్ సంగయ్య సొకరి. జి రాజ్ కుమార్. జి బసవరాజ్. జి గుండ్రెడ్డి. జనార్దన్ రెడ్డి సర్పంచ్ డవ్యూర్ విట్టల్ రావు పాటిల్. పార్టీ అధ్యక్షులు. డి విట్టల్ రెడ్డి దత్త రెడ్డి.తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకల్లో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 27

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం భీమ్రా గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ సిద్ధప్ప కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ అభిషేక్ షట్కర్, మాజీ సర్పంచులు కృష్ణా ముదిరాజ్, బసవరాజ్ పటేల్, రాజు పటేల్, టిఆర్ఎస్వి జిల్లా నాయకులు పవన్ పాటిల్, కాశీనాథ్ నరేష్ రావు, రాజుసెట్ తదితరులు ఉన్నారు.

జీవిత ఖైదు మరియు రూ.20,000/- జరిమానా

జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్.

మెదక్, నవంబర్27:(తెలుగు వెలుగు ప్రతినిధి),

మెదక్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్. మాట్లాడుతూ... టేక్మాల్ పోలిస్ స్టేషన్ పరిది పాల్వంచ గ్రామానికి చెందిన సావిత్రి తన భర్తతో విబెదాలతో తన భర్తను వదిలేసి మా గ్రామానికే చెందిన బర్ల రమణయ్య అనే వ్యక్తిని రెండవ వివాహం చేసుకున్నానని నాకు మొదటి భర్తతో ఉండాగా ఒక పాప వర్షిని (03) ఉన్నదని ప్రస్తుతము తాను గర్భవతినని మా పాప ఆరోగ్యం బాగాలేక తేది:30.11.2021 నాడు టేక్మాల్ హాస్పటల్ కీ 10.30 గంటలకు చెకప్ కీ వేల్లినామని చెకప్ అయిన తర్వాత నా భర్త నన్ను వేరే బైక్ పై ఇంటికి పంపించినాడని అందాద 03.00 గంటలకు నా భర్త మా పాపను తన భుజాలపై ఎత్తుకుని వచ్చి చాపపై పడుకోబెట్టినాడని నేను పాపకు ఏమైందని అడగగా వర్షిని వాంతులు చేసుకుని చనిపోయిందని చెప్పినాడు. నేను వర్షిని కడుపు చూడగా కడుపు పై, మెడ చుట్టూ, వీపు పై కమిలిన గాయాలు ఉన్నాయి. గతంలో నా భర్త రమణయ్య వర్షిని తీవ్రంగా కొట్టేవాడు. రమణయ్యను చూడగానే బయపడేదని తనకు ఈ బిడ్డ పుట్టలేదని ఈర్ష్యతో నా బిడ్డ వర్షిని కొట్టి చంపినాడని కావున నా భర్త పై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి టేక్మల్ పోలీసు వారు కేసు నమోదు చేసి సాక్షాదారాలను కోర్ట్ కి నివేదించడమైనదని అన్నారు. పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి.పి లక్ష్మీ శారద ఇట్టి కేసులో నిందితుడైన నేరస్థుడు బర్ల రమణయ్య కు జీవిత ఖైదు మరియు రూ.20,000/- జరిమానా విదించినారని అన్నారు.

నిందితుని వివరాలు

బర్ల రమణయ్య %వా/శీ% నారాయణ, వయస్సు 27 సంవత్సరాలు, కులం: %వాజ%(మాల) %=/శీ% పాల్వంచ (%జ%) టేక్మాల్ (ఎం) జిల్లా: మెదక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ ఫజల్ అహ్మద్ కేసు విచారణ అధికారులు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ %వీ% జార్జ్ సి.ఐ. అల్లాదుర్గ్ప్రస్తుత ఆఫీసర్ రేణుకా రెడ్డి సి.ఐ. అల్లాదుర్గ్కోర్ట్ లైజనింగ్ మరియు కానిస్టేబుళ్లు. 1).బి.విట్టల్ ఎస్.ఐ కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ,2) జి. మధు కోర్ట్ కానిస్టేబుల్. 3). పి.రవీందర్ గౌడ్ కానిస్టేబుల్.కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఈ సంధర్భంగా జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్. అభినందించారు.

కవితక్క మీద జాజుల శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవసలి

-భారతదేశానికి స్వతంత్ర వచ్చి డెబ్బై ఎడు ఏళ్లు గడుస్తున్న బిసి సమస్యలు పరిష్కరం కాకపోవాడానికి కారణం మన బిసి లే...

-గతంలో ఎందరో నాయకులు బిసి వాదాన్ని ఎత్తుకొని వదిలి వెయ్యటానికి కారణం కూడ మన బిసిలే...

-బిసిల సమస్యల పరిష్కారం కోసం ఏ నాయకుడు ముందుకు వచ్చిన స్వాగతించాలి...

-గుంజపడుగు హరిప్రసాద్ యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు...

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

గతంలో వామపక్ష ఉద్యమంలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కూడ అగ్రవర్ణాలకు చెందిన అనేక మంది నాయకులు బిసిల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసినారు తమ ప్రాణాలను సైతం అర్పిచారు...అదేవిధంగా నందమూరి తారక రామారావు కమ్మ సామజిక వర్గం అయినప్పటికీ బిసిలు ఈరోజు రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా ముందు ఉన్నారు అంటే అనాడు నందమూరి తారక రామారావు, అందించిన ప్రోద్బలమే మరి ఎన్టీఆర్ ఓసి కాబట్టి వారు బిసిల కోసం,ఏం చెయ్యవద్దు అని అనాడు అంటే ఈ రోజు బిసి లలో ఇంతా రాజకీయ చైతన్యం వచ్చేదా అని బిసి,సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,ని అడుగుతున్నాం...

జాజుల శ్రీనివాస్ గౌడ్ కవితక్క గురించి మాట్లడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం.

జాగృతి సంస్థ అధ్యక్షురాలుగా, మాజీ పార్లమెంట్ సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా వారికి ఉన్న బిసి ఉద్యమ అలోచన బిసిలకు జరుగుతున్న అన్యాయం పైన అణచివేత పైన రాజకీయమైన నిర్లక్ష్యపు వైఖరి మీద నేను బిసి కాకపోయినా బిసిల సమస్యలు వారి స్థితిగతులు తెలిసిన ఒక ఉద్యమ నాయకురాలిగా కవితక్క ముందుకు రావడాన్ని స్వాగతించాల్సింది పోయి కవితక్కమీద అవాకులు చవాకులు ఎవ్వరూ పేలిన మన బిసిలే చూస్తూ ఉరుకోరు, అని వారు చెబుతున్నాం..కవితక్క కూడ కేసీఆర్ ముఖ్యమంత్రిగా మాట్లడునారు. బీసీలకు రాజ్యాధికారం రావాలి బీసీల కోసం కొట్లాడుదాం అని చెప్పి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కవిత మాట్లాడిన విషయం మర్చిపోవద్దు...కేసీఆర్ కూడ బీసీల ఎదుగుదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసినారు...బిసిలలో ఎలాగైనా రాజకీయ చైతన్యం తీసుకుని రావాలి అని కవితక్క పోయిన సంవత్సరం గతంలోనే ఉమ్మడి పది

జిల్లాల్లో, బిసి రాజ్యాధికారం కోసం బిసి కుల సంఘాల నాయకులతో బిసి మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టడం మర్చిపోయారా,బీసీల కోసం పోరాటం చెయ్యలన్న, వారి హక్కుల సాధన కోసం పని చెయ్యలన్న బిసిలే అయి ఉండాల్సిన అవసరం లేదు చేసే వారికి సామాజిక స్పృహ కలిగి ఉంటే చాలు...కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ,బిసి కులగన చేయాలని దేశవ్యాప్తంగా చెబుతున్నారు మరి వారు బిసి నా... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి కోసం అనేక కార్యక్రమాలు చేస్తాను అని ప్రకటించారు వారు బిసి కాదు అని వారు బిసిలకు చేస్తామని ప్రకటించిన కార్యక్రమాలు వద్దు అని ప్రకటించే శక్తి జాజుల శ్రీనివాస్ గౌడ్, కు ఉందా అని ప్రశ్నిస్తున్నాం?...ఈరాష్ట్రంలో కాదు దేశంలో ఎక్కడైనా ఎవ్వరైనా బీసీల కోసం బిసి అధికారం కోసం బిసిలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులు పోరాటం చేస్తామని ముందుకు రావడం తప్పేమికాదు,బిసి ఉద్యమ బలోపేతం కోసం బిసిలు సామాజిక కోణంలో ఆలోచించే ఓసి ఎవ్వరూ వచ్చిన వారిని స్వాగతించాలి, బిసిలు కూడ బిసి హక్కుల సాధన కోసం కలిసి పని చెయ్యాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ పేర్కొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ప్రజలకు చైతన్య పరిచేందుకై ఏర్పాటు చేసిన

కొడిమ్యాలనవంబర్27 (తెలుగు వెలుగు).

కొడిమ్యాల మండల కేంద్రంలో మరియు హిమ్మత్రావు పేట, నాచుపెల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ప్రజలకు చైతన్య పరిచేందుకై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాపాలన మరియు కుటుంబ సర్వేపైన ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగే విధంగా వారి ఆటపాటలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలు ప్రజలను చైతన్యపరచడంలో అగ్రగామిగా ఉన్నారని వీరు ఇలాంటి అవగాహన కార్యక్రమాలతోని ప్రజలకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసి చక్కటి కార్యక్రమాలను రూపొందిస్తున్నారని ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులను అభినందిస్తున్నానని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప,ఎంపీఓ సలీం,పంచాయితీ సెక్రటరీ లు సాంస్కృతిక సారధి కళాకారులు రాగుల పరుశురాం,వేములవాడ మహిపాల్, పలిగిరి రాజేందర్, పంచరి ప్రవీణ్, భోగే అశోక్,కారం రాజ్ కుమార్,సురేష్ నాయక్, కోట రమ్య,రాజేశ్వరి, రామడుగు పోచయ్య పాల్గొన్నారు.

సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ మాట్లాడుతూసంగారెడ్డి మున్సిపల్ 32వ వార్డ్ కౌన్సెలెర్ నాయకోటి రామప్ప ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో లోని 32వ వార్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ లోని శ్రీ సీతారామ శివాఆంజనేయ స్వామి ఆలయంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంప్ నిర్వహించాడం జరిగింది ఈ యొక్క క్యాంప్ లో సుమారు 200 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగింది ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది... వెల్నెస్ హాస్పిటల్ లో గర్భిణీ పేషంట్లకు ఆడపిల్ల పుడితే ఒక పైసా కూడా తీసుకోకుండా ఉచితంగా డెలివరీ చేస్తున్నాము అలాగే బాబు పుడితే నార్మల్ డెలివరీ అయితే 10,000 వేల రూపాయల , సిసరిన్ ఆపరేషన్ అయితే 30,000 వేల రూపాయల ప్యాకేజీతో డెలివరీ చేస్తున్నాము వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి లోని మా హాస్పిటల్ కి రెఫెర్ చేసి కావాల్సిన ట్రీట్మెంట్ అధిస్తాము... కార్యక్రమంలో డా హుజమా, మార్కెటింగ్ మనేజర్ శివరామకృష్ణ 32వ వార్డ్ కౌంస్లర్ నాయకోటి రామప్ప గారు, మలికార్జున్ పాటిల్ , వినోద్ , నవీన్, సంగప్ప , రవి మరియు హాస్పిటల్ సిబ్బంది మార్కెటింగ్ ఎస్క్యూటివ్ ధర్మ నాయక్ , కార్తిక్ దాస్ , ప్రవీణ్ , అనుగ్రహ , రాములు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.

ఎస్సై సందీప్ కుమార్.

కొడిమ్యాల:నవంబర్27(తెలుగు వెలుగు).

కొడిమ్యాల విద్యార్థులకు షటిల్ బాడ్మింటన్ రాకెట్స్ వితరణ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కొడిమ్యాల ఎస్సై సౌధం సందీప్ కుమార్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు షటిల్ ఆడుకునేందుకు నెట్,కాక్స్,రాకెట్స్ 5000/- విలువైనవి ఎస్సై సందీప్ కుమార్ సాయంత్రం విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలంటే వ్యాయమ విద్యా ఉపాధ్యాయుడు చెప్పిన నైపుణ్యాలను క్రమశిక్షణతో నేర్చుకోవాలని సూచించారు. బ్యాడ్మింటన్ క్రిడలో 2016 రియో ఒలింపిక్స్ లో వెండి పతకం సాధించిన పి వి సింధు ను స్ఫూర్తిగా తీసుకొని బ్యాడ్మింటన్ లో రాణించాలని విద్యార్థులకు చెప్పారు.ఈ వితరణ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎమ్ ఏ. విజయేంద్ర, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయులు హామీదుల్లఖాన్, ప్రణీత,నరేందర్ రెడ్డి,మన్మధ రెడ్డి, తిరుపతి రెడ్డి,అంజయ్య,క్రాంతి కుమార్, రాజేంద్రప్రసాద్, సంపత్ కుమార్, పద్మ,మోహన, రమాదేవి,లక్ష్మిరాజం రాజకుమార్, మోహన్,కానిస్టేబుల్ లు తిరుమల్, చంద్రశేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణ, మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్

నవంబర్ 27 తెలుగు వెలుగు

సీఐ మాట్లాడుతూ వీధుల్లో లేడీస్ సూట్లు, వెచ్చటి దుప్పట్లు, బెడ్ షీట్లు అమ్ముతున్న ముఠా వచ్చిందన్నారు. ఈ ముఠా సభ్యులు కర్ణాటకలోని బీదర్, గుల్బర్గాలోని గ్యాంగ్ స్టర్లు అని, బట్టలు అమ్మేవారిగా నటిస్తూ, చౌకైన వస్తువులను విక్రయించే పేరుతో స్థానికంగా కాలనీలో గృహాలు షాపులు మొదలైన వాటిలో రెక్కి నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఫీజు రియంబర్స్మెంట్ నిధులకు విడుదలకు కృషి

- ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేరుగా పాలిటెక్నిక్ అనుమతించాలి.
- ప్రైవేటు ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీకి కృషి చేస్తా..
- గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27)

రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకై కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. బుధవారం గజ్వేల్ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను, ,పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉద్యోగ,నిరుద్యోగ ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు సమస్య లు తెలిసిన వ్యక్తిగా విద్యా రంగ సంస్థల నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు...ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలతో పాటు.. మినిమం బేసిక్ శాలరీ అమలకు కృషి చేస్తారని పేర్కొన్నారు...ఐటిఐ మొదటి సంవత్సరం పూర్తిచేయనుకున్న విద్యార్థులను నేరుగా రెండవ సంవత్సరం లోకి పోలిటెక్నిక్ లో అనుమతివ్వాలనే డిమాండ్ ఉందని,ఐటిఐ విద్యార్థులకు (సీబీటీ) కంప్యూటర్ బేస్ డ్ టెస్ట్ బదులు (పీపీటీ) పెన్ పేపర్ టెస్ట్ కు అనుమర్తించాలని డిమాండ్ ఉంది వారి సమస్యలు పరిష్కరించుకోడానికి కృషి చేస్తామని అన్నారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు..ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సకాలంలో పెంచేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు..పట్టభద్రులకు మోసటగా నిలవాలని సంకల్పంతో రానున్న పొట్టపతులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు... తెలంగాణ విద్యారంగంలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ తెలంగాణ విద్యా రంగాన్ని అగ్రగముగా నిలిపానని,. ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు.. తన సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది

ఉపాధ్యాయులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు..ఆంధ్ర కార్పొరేట్ కళాశాలలకు దీటు ఐఐటీ , లో అద్భుత ఫలితాలు సాధించాలని గుర్తు చేశారు .. కొన్ని లక్షల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా డాక్టర్లుగా తీర్చిదిద్దామని.. ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న విద్యావంతుడైన తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ కోరారు.. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే ప్రభుత్వ వేతనాన్ని నిరుపేద విద్యార్థులు,ఉద్యోగుల అవసరాల కోసం ఒక నిధి ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి విచ్చిస్తానని వెల్లడించారు..నియోజకవర్గంలోని ప్రతి మండలంలో లైబ్రరీలు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు... 317 జీవో ద్వారా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

గుడుంబా స్థావరాలపై టాస్క్ ఫోర్స్ మరియు నీల్వాయి పోలీసుల సంయుక్త దాడులు

5 లీటర్ల గుడుంబా సీజ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 27

22 డ్రమ్ము లలో గల సుమారు నాలుగు వేల లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి ఉపయోగించే వస్తువులు మరియు ముడి సరుకుల ధ్వంసం....

ఇద్దరి పై కేస్ నమోదు.

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్సై లచ్చన్న మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్ మరియు సిబ్బంది కలిసి నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ బుయ్యారం గ్రామ సమీప అడవుల్లో సంయుక్త దాడులు నిర్వహించి, రహస్యంగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలను ధ్వంసం చేయడం జరిగింది. ఇంటి పరిసరాలలో గుడుంబా తయారీ బట్టి నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. సమీప అడవిలో గుడుంబా తయారీ కోసం కలిపి ఉంచిన 22 డ్రమ్ములలో గల సుమారు నాలుగు వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది.

నిందితుల వివరాలు:

1.కొరకుప్పుల సత్యక్క వైఫ్ ఆఫ్ . రాజ గౌడ్ 65.క్యాస్ట్ :గౌడ్స్, కూలి, బుయ్యారం. (గుడుంబా)

2) . ఆడే లింగు భాయ్ లింగక్క కులం : బారే, కూలీ, బుయ్యారం.

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు..

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి..

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట్.. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.. ఈ సందర్భంగా నేరాల కు సంబంధించిన రికార్డులు సైతం పరిశీలించారు. నేరాలకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. వచ్చే నెల డిసెంబర్ 14వ తేదీన లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. లోక్ అదాలత్ లో ఆయా కేసులకు సంబంధించిన పలువురు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ సూచించారు.. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ .. పేట ఎస్ ఐ శంకర్ ఏఎస్ఐ విట్టల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

దిలావర్‌పూర్ గ్రామస్తులతో కలెక్టర్ చర్చలు

హైదరాబాద్, నవంబర్ 27 తెలుగు వెలుగు:

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ రైతులు మహాధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. అయితే మహాధర్నాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు కొందరు రైతు ప్రతినిధులను అరెస్టు చేశారు. దీంతో ధర్నాలో అరెస్టు చేసిన ఆందోళనకారులను విడుదల చేయాలని కోరుతూ ఇవాళ రైతులు, మహిళలు పోలీసుస్టేషన్ నుంచి నిర్మల్- భైంసా రహదారి వైపు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దిగొచ్చింది. దిలావర్‌పూర్ రైతులతో కలెక్టర్ అభిలాష అభినవ్ చర్చలు జరిపారు. ఈ ఘటనపై ప్రభుత్వానికి నివేదిక పంపామని.. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లామని గ్రామస్తులకు తెలియజేశారు కలెక్టర్. ఈ నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. అయితే కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా రైతులు, జనాలు ఇంకా ఆందోళన విరమించడం లేదు. ప్రభుత్వం లిఖిత పూర్వక హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని వారు డిమాండ్ చేస్తున్నారు.అంతకుముందు మహాధర్నాలో మహిళలు పురుగుల మందు డబ్బాలతో నిరసన తెలిపారు. జాతీయ రహదారిపై ఆందోళనకారుల బైఠాయించడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ఇథనాల్ పరిశ్రమ వల్ల తమ వ్యవసాయ భూములు పనికి రాకుండా పోతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 27)

సమాచార హక్కుచట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించరు కారణం సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియ యాదగిరి గౌడ్,వి.దయాకర్ రెడ్డి,జి.కుమార్ యాదవ్, లగ్గాని శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌కు లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలి

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ఢిల్లీ,నవంబర్ 27 తెలుగు వెలుగు:

తనను కస్టోడియల్ టార్చర్ చేసిన సీఐడీ మాజీ ఏఎస్పీ విజయ్ పాల్ అరెస్టుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. విజయ్ పాల్‌ను అరెస్ట్ చేయడం చాలా సంతోషంగా అనిపించిందని రఘురామ తెలిపారు. రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ ఎన్నో దందాలు చేశారని, నేడు ఆయన పాపం పండిందని డిప్యూటీ స్పీకర్ అన్నారు. తనను టార్చర్ చేసిన కేసులో పోలీసులు ఎన్ని ప్రశ్నలు అడిగినా విజయ్ పాల్ తెలియదని క్రిమినల్లాగా సమాధానాలు చెప్తున్నారని ఆయన మండిపడ్డారు. కాగా, రఘురామ కేసులో నిన్న(మంగళవారం) ఒంగోలు పోలీసులు విజయ్ పాల్‌ను అరెస్టు చేశారు.కస్టోడియల్ టార్చర్‌లో అసలు కుట్రదారు ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ అని రఘురామ చెప్పారు. అందరూ కలిసి కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని శిక్షించడంలో ఇప్పటికే చాలా ఆలస్యమైందని రఘురామ అన్నారు. ప్రధాన నిందితుడు పీవీ సునీల్ కుమార్.. తులసి వనంలో గంజాయి మొక్కలాంటి వ్యక్తని ఆయన ధ్వజమెత్తారు. పీవీ సునీల్ కుమార్‌కి లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలని రఘురామ కోరారు. అతను దేశం విడిచి పారిపోకుండా చూడాల్సిన బాధ్యత ఏపీ పోలీసులపై ఉందని అన్నారు. సునీల్ కుమార్, విజయ్ పాల్ అంతా ఓ ముఠా అని మండిపడ్డారు రఘురామ. తనను టార్చర్ చేసిన వారికి న్యాయస్థానంలో తప్పకుండా శిక్షపడుతుందనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కస్టోడియల్ టార్చర్ కేసులో ఏ-5గా సూపరింటెండెంట్ ప్రభావతి పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసినట్లు రఘురామ చెప్పారు. ఆమె మెడికల్ రిపోర్ట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని ఆయన తెలిపారు. ఈ కేసులో అందరినీ శిక్షించడానికి ఎక్కువ సమయం పట్టదని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన చెప్పారు. అలాగే ఇవాళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని కలుస్తున్నట్లు చెప్పుకొచ్చారు. మరోవైపు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ సైతం కోరినట్లు రఘురామ తెలిపారు.

వార్షిక తనిఖీ లలో భాగంగా జైపూర్ ఏసీపీ ఆఫీస్ తనిఖీ చేసిన సీపీ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 27

వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ ఏసిపి కార్యాలయమును రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. ఐజి తనిఖీ చేసారు. తనిఖీ లో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి వెంకటేశ్వర్లు ను అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్ లో ఉన్న ఎస్సీ ,ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జైపూర్ సబ్%-%డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ....నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో కృషి చేయాలనీ, చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎప్పటికప్పుడు విజిట్ లు చేస్తూ అన్ని రికార్డ్ లు పరిశీలించడంతో పాటు, అధికారులకు, సిబ్బంది కి సూచనలు చేయాలనీ ముందస్తూ సమాచార సేకరణ అవరమని, జైపూర్ సబ్ డివిజన్ పరిధిలో మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, మహారాష్ట్ర సరిహద్దు ఉన్నది కావున ఎప్పుడు అప్రమత్తం గా ఉంటూ నిఘా పెట్టి సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ సూచించారు. ఏరియా డామినేషన్ లు, కూబింగ్, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ మారుమూల గ్రామాలను సందర్శించాలని, ఫ్రెర్రి పాయింట్స్ విజిట్ చేయాలనీ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. పేకాట, గంజాయి, గుడుంబా తయారీ, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఏలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, జైపూర్ డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు వేణు చందర్, రవీందర్, సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భర్తను చంపిన భార్య అరెస్ట్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 27 తెలుగు వెలుగు

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈస్గం లో ఇటీవల జరిగిన హత్య గురించిన వివరాలను, ఇస్గాం పోలీస్ స్టేషన్ నందు కాగజ్నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఇస్ గాం ఎస్ఐ మహేందర్ వెల్లడించారు.కాగజ్నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారంసుమారు 20 సంవత్సరాల క్రితం సరస్వతి సర్కార్ మరియు దిలాల్ సర్కార్ తో పెళ్లి అయింది. వారికి ఒక కూతురు ఇద్దరు కొడుకులు. గత కొంతకాలం నుండి దూలల్ సర్కార్ త్రాగుటకు బానిస ఐ .పనికి సరిగ్గా వెళ్లకుండా తాగుతూ ఉండేవాడు. తాగి వచ్చినప్పుడల్లా తన భార్య మందలించేది అయినా కానీ భార్య గట్టిగా మాట్లాడితే వేరే సంబంధాలు అంటగట్టేవాడు. ఈ రెండు విషయాలలో దులాల్ సర్కార్కు తన భార్యతో గొడవలు తరచుగా జరుగుతూ ఉండేవి తాగి వచ్చి దులాల్ సర్కార్ ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టేవాడు. తన భర్త వేధింపులు భరించలేక ఏదో ఒక రోజు చంపాలని నిర్ణయించుకున్నాది. తేదీ 24.11. 2024 రోజున నిందితురాలైనా సరస్వతి సర్కార్ మధ్యాహ్నం 02 గంటల ప్రాంతంలో భర్త తాగి వచ్చి తనతో గొడవ పెట్టుకుని కొట్టబోయ గొడవ మధ్యలో నిందితురాలికి బాగా కోపం వచ్చి, చంపాలని ఉద్దేశంతో పిల్లలు ఆడుకునే క్రికెట్ బ్యాట్ తో తన భర్త తలపై గట్టిగా దెబ్బకొట్టింది దానితో అక్కడికక్కడే మృతి చెందాడు ఈరోజు ఉదయం విలేజ్ నెంబర్ : 1 లోని మీసేవ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

శివంపేట నూతన ఎస్సై మధుకర్ రెడ్డి నీ కలిసిన మండల పత్రిక విలేకరులు

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి ఆధ్వర్యంలో శివ్వంపేట మండలానికి నూతనంగా నియమితులైన ఎస్సై మహిపాల్ రెడ్డిని శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి ఆధ్వర్యంలో ఎస్ఐ మైపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక విలేకరులు పోచ గౌడ్, వెంకటస్వామి ముదిరాజ్, బాలేష్ ,నటరాజ్ గౌడ్, మహేష్ గౌడ్, రాజు స్వామి, ప్రకాష్ స్వామి, కిషోర్ గౌడ్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

శివంపేట గ్రంధాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

శివంపేట మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయాన్ని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రంధాలయం పూర్తి వివరాలను లైబ్రరీ మేడం అర్చనను అడిగి తెలుసుకున్నారు. గ్రంథ పాఠకులు మరియు లైబ్రరీ మేడం కోరిక మేరకు నూతన ఫర్నిచర్ మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వారి కోరిక మేరకు త్వరలోనే మంజూరు చేస్తానని మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసన రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ, లైబ్రరీన్లు జే యాదగిరి, స్వామి ,అర్చన, మరియు గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్

స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై సమీక్ష

అమరావతి, నవంబర్ 27 తెలుగు వెలుగు:

స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలి .

వైజ్ఞానిక ప్రదర్శన విజయ వంతం అగుటకు 16 కమిటీలను ఏర్పాటు

36 ప్రాజెక్ట్ పాల్గొనే విదంగా చర్యలు

జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ

మెదక్, నవంబర్ 27:(తెలుగు వెలుగు ప్రతినిధి),

మెదక్ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మేళ వెస్లీ ఉన్నత పాఠశాల లో నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తెలిపారు. బుధవారం నవంబర్ 29, న స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించ బోయే జిల్లా స్థాయి ఇన్ స్పైర్ మరియు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాట్లను జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను నిర్వహించు వెస్లీ పాఠశాలను పరిశీలించడం జరిగిందని , ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు 16 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రధాన అంశము సుస్థిర భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతిక (ఉప అంశాలు): ఎగ్ బీట్ చేయడం జరుగుతుందన్నారు,(ఆహారం ,ఆరోగ్యం – పరిశుభ్రత) (రవాణా కమ్యూనికేషన్) (సహజ వ్యవసాయం)(విపత్తుల నిర్వహణ) (గణిత నమూనాలు %ఉ% గణన ఆలోచన)(వ్యర్థాల నిర్వహణ) (వనరుల నిర్వహణ)పైన తెలిపిన ఉప అంశాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలలో పాల్గొన వచ్చును. అని తెలిపారు. టీచర్ %జుఇ్ఫ్రఅఎఙ్ం% నందు నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. అని అన్నారు. %దీ.జుఎ ఉ.ణ.జుఎ% ట్రయినీ విద్యార్థులు కూడా నూతన ఆవిష్కరణలతో కూడిన భోదనా అభ్యాసనా సామాగ్రిని ప్రదర్శించవచ్చును. తెలిపారు. %హాచీజు ణాఙ్ రాజువీ×చీూ=%ప్రదర్శనలో విద్యార్థులకు %వీఅశ్రీశ్రీవ్ం టశీతీ ఖాబఝ్ఘఅఝ్ఘఎశ్రీవ ఖీబ్బతీవ ఘఅఎ ఎఝ్ఘశ్రీష్ట% అను అంశం తో

సెమినార్ నిర్వహించబడుతుంది. అని అన్నారు. ఒక్కొక్క ఉప అంశం లోజూనియర్(6,7 %ఉ% 8 వ తరగతులు) మరియు సీనియర్(9 %ఉ% 10 వ తరగతులు) జిల్లా స్థాయి %×చీూ×=జు% ప్రదర్శన (2023-24)అదే విదంగా (2023-24) లో ఎంపిక కాబడిన 36 ఇన్స్పైర్ (ప్రాజెక్ట్స్) మంది విద్యార్థులు ఇందులో పాల్గొంటారు. అని వివరించారు. కావున వారి యొక్క సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్ మరియు గైడ్ టీచర్ ప్రతి విద్యార్థి జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శన (2023-24) లో ఎంపికైనా 36 ప్రాజెక్ట్స్ పాల్గొనే విదంగా చూడగలరు. వైజ్ఞానిక ప్రదర్శన విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో డీఈఓ వెంట జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట నూతన ఎస్ఐగా మధుకర్ రెడ్డి

బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ..

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వపేట ప్రతినిధి

శివ్వంపేట నూతన ఎస్ఐగా చల్ల మధుకర్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. 2017 బ్యాచ్ కు చెందిన మధుకర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ లలో, సిద్దిపేట జిల్లా మర్కుక్ ఎస్ఐ విధుల నిర్వహించి, ప్రస్తుతం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధి నుండి శివ్వంపేట పోలీస్ స్టేషన్ కు ఎస్ఐగా బదిలీపై వచ్చారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ఐ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి నిత్యం కృషి చేస్తానని అందుకు ప్రజలు, నాయకులు సహకరించాలని ఆయన అన్నారు. భూముల విషయంలో, దొంగతనాలు, చిన్న చిన్న తగాదాల విషయంలో అనవసరంగా గొడవపడి కేసులలో ఇరుకుకుని జీవితాలు నాశనం చేసుకోవొద్దని ఆయన సూచించారు. గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని లేదంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి దరఖాస్తు ఇస్తే మెమొచ్చి సమస్య పరిష్కరిస్తామని ఆయన సూచించారు. అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపితే తప్పకుండ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

చెంది గ్రామంలో దొంగల హల్ చల్.....

చండికమాత ఆలయంలో హుండీ చోరీ..

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

మండలంలోని చెంది గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. గ్రామంలోని చండికమాత ఆలయంలోకి అక్రమంగా ప్రవేశించిన దొంగలు దేవాలయంలోని హుండీని దొంగలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన మియ్యాడి అనిల్ కు చెందిన ఆటోను సైతం దొంగలించి పారిపోతుండగా గ్రామానికి చెందిన గువ్వల బాబు అటుగా రావడం గమనించిన దొంగలు ఆటోను మధ్యలోనే వదిలేసి పారిపోయారు. అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేయడంతో గ్రామస్తులు భయందోళనకు గురయ్యారు. చెంది గ్రామంలో దొంగతనం విషయం దానలంలా వ్యాపించడంతో మండల ప్రజలు భయపడుతున్నారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు

విజేతలకు మెడల్స్ అందజేత .

ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవం

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్, నవంబర్ 27:(తెలుగు వెలుగు ప్రతినిధి),

బుధవారం మెదక్ జిల్లా కేంద్రం పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో 68వ ఇంటర్ డిస్ట్రిక్ తెలంగాణ షటిల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ అండర్ – 14 బాల, బాలికల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన విజేతలకు అదనపు కలెక్టర్ మంచు నగేష్ మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో క్రీడలపై ఆసక్తి చూపించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పోటీలో విజేతలు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయలో ఘనంగా కార్తీక మాసం పూజలు

పాపన్న పేట /మెదక్, నవంబర్ 27:(తెలుగు వెలుగు ప్రతినిధి),

ప్రసిద్ధి పుణ్యక్షేత్రంమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు కార్తీక మాసం పురస్కరించుకొని ప్రదోషకాలం పూజ అనంతరం మరియు దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరల్డ్ ఛాంపియన్లుగా విజయం సాధించి దేశానికే కాకుండా కూకట్పల్లికి పేరు తేవడం అభినందనీయం...

మిస్టర్ వరల్డ్ 2024 బాడీ బిల్డర్ లను అభినందించిన బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గ%శీ% బోయిన్ పల్లి ఆర్.ఆర్ నగర్ లోని పవర్ ఫిట్నెస్ జిమ్ కు చెందిన పంకజ్ కుమార్ మౌర్య, బి.రంజిత్ బాడీ బిల్డర్లు థాయిలాండ్ లో నిర్వహించిన 2024 మిస్టర్ వరల్డ్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొని పథకాలు సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా పథకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా 70 కిలోల కేటగిరిలో స్వర్ణ పథకం సాధించిన పంకజ్ కుమార్ మౌర్య, 60 కిలోల క్యాటగిరిలో కాంస్య పథకాన్ని సాధించిన బి.రంజిత్ లను వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. వరల్డ్ ఛాంపియన్లుగా విజయం సాధించి దేశానికే కాకుండా కూకట్పల్లి ప్రాంతానికి కూడా పేరుకు తీసుకురావడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే ఈ విజయానికి తోడ్పడిన ట్రైనింగ్ కోచ్ మొహమ్మద్ జమీర్ ని అభినందించారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ ఉత్సహం..

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవనం.. ఎమ్మెల్యే కేపి.వివేకానంద్..

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవనం ప్రతి ఒక్కరు పొందుతారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.బుధవారం గాజుల రామారం డివిజన్ పరిధి కైసర్ నగర్ లో కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ శ్రీ ధర్మశస్త శరణం అయ్యప్పను కొలవడం ద్వారా ఈతిభాదలు తొలగి జీవితంలో సుఖశాంతులు చేకూరుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్,నాయకులు మూసా ఖాన్,ఇమ్రాన్ బెగ్,వాహీద్, సాయిబాబా,అసిఫ్,అజయ్ గుప్త,శివ కుమార్,నారాయణ్, బాబీ చౌదరి,చిన్నా చౌదరి,శాకీర్,మక్సుద్ అలీ,శ్రవణ్,జునైద్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ త్రిదండి శతగోపనుజ జీయర్ స్వామి ఆశీస్సులు అందుకున్న

మాజీ కార్పొరేటర్ కాండూరి...

తెలుగు వెలుగు ప్రతినిధి

తమిళనాడు శ్రీవిల్లిపుత్తూర్ పీఠం "శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోప రామానుజ జీయర్ స్వామి వారు నిర్దేశిత కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ విచ్చేసినారు.ూఈ సందర్భంగా బాలనగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య అమ్మ ప్రథమ వర్ధంతి విషయం తెలిసి ఫిరోజ్ గూడ లోని కాండూరి గృహానికి విచ్చేసి ఆయన కుటుంబ సభ్యులకు , స్థానికలకు మంగళశాసన ములు అనుగ్రహించారు.

విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కరెంట్ బిల్లు కట్టకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు...

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలుగు వెలుగు ప్రతినిధి

మదర్సాలో ఉండే విద్యార్థులు మౌల్ సాబ్ కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సొంత నిధులతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తన గొప్ప మనసు చాటుకున్నారు.కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి హఫీజ్ పేట్ లో మదర్సా సిరాజుల్ ఉలుంలో 400 మంది చదువుకునే విద్యార్థులు , మౌల్ సాబ్ కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి గతంలో పరిశీలించారు. అనంతరం చదువుకునే విద్యార్థులు మౌల్ సాబ్ ఇబ్బందులు పడకుండా కరెంట్ బిల్లు కట్టకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఎమ్మెల్యే 26 లక్షల రూపాయల సొంత నిధులతో సోలార్ పవర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు విద్యార్థులకు అన్ని వర్గాల వారికి ఎలాంటి కష్టాలు వచ్చినా తానుండగా ఉంటానని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మౌలానా ఖలీద్ సాహెబ్, మౌలానా సాబీర్ సాహెబ్, మార్గుబ్ అలం సాహెబ్, నరేందర్ గౌడ్, గౌసుద్దీన్, ఇర్ఫాన్ సాహెబ్, సయ్యద్ సాహెబ్ జంగయ్య, మెహరాజ్, హెూమర్ , బాబా కబీర్ విజయ్ హరినాథ్, షేక్ అహ్మద్ లు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి:

పోస్టర్ ఆవిష్కరణ చేసిన సిపియం జిల్లా కమిటీ సభ్యులు కీలకాని లక్ష్మణ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో జరుగు ప్రారంభ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు.బుధవారం షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 7,8 తేదీలలో కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ లో సిపిఎం 3వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 7న ప్రారంభ సభ జరుగుతుందని,ఈ సభకు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.7,8 తేదీలలో జరుగు ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్య,వైద్యం,ఉద్యోగం,ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని పాలక పార్టీలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు.ఈ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం , రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య,డిజి నరసింహారావు,పాలడుగు భాస్కర్,పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి.సత్యం లు పాల్గొంటారని అన్నారు.కుత్బుల్లాపూర్ ప్రాంతంలో జరిగే జిల్లా మహాసభలకు సహాయ సహకారాలు అందించి పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు పసుల అంజయ్య,రావుల స్వాతి,కే.కరుణాకర్,ఈ. దేవదానం,కే.శీను, కనకయ్య, యాదవ రెడ్డి,సద్దాం నవీన్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

"బుడ్డా గౌరీ శంకర్ గౌడ్" మృతి చాలా బాధాకరం:

మాజీ ఐటీ మంత్రి,బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు,మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత నేత బుడ్డా లింగం గౌడ్ తనయుడు,స్థానిక కార్పొరేటర్ బుడ్డా విజయ శేఖర్ గౌడ్ సోదరులు బుడ్డా గౌరీ శంకర్ గౌడ్ చిన్న వయసులోనే మృతి చెందడం చాలా బాధాకరమని మాజీ ఐటి మంత్రి,బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు.బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,చింతల్ డివిజన్ చంద్రనగర్ లోబల ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు లు హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం బుడ్డా గౌరీశంకర్ గౌడ్ తల్లికి,సోదరుడికి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు..

పాపిరెడ్డి నగర్ హుడా పార్కును ప్రజలకు అందుబాటులోకి తెస్తాం...

పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

తెలుగు వెలుగు ప్రతినిధి

పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలానికి చెందిన హూడ పార్క్ దాదాపు పూర్తి అయినందున పాదచారులకు మరియు చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని దీనిని త్వరితగతిన ప్రారంభించాలని పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకెపూడి గాంధీకి పాపిరెడ్డి నగర్ క్లాంటెస్టింగ్ అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. దీనికి గాను సానుకూలంగా స్పందించిన అరికెపూడిగాంధీ మాట్లాడుతూ ఈ పార్కు అందరికీ ఆనందంగా, ఆహ్లాదకరంగా వుంటుందని త్వరలో ప్రారంభిస్తానని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డివిజన్ నాయకులు సంజీవ రెడ్డి, లక్ష్మీనారాయణ,చర్ల రామకృష్ణా రెడ్డి,మాయ రాజయ్య,సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,ఏళ్ళంనాయుడు,అబ్బులు, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,మాయ బాలనర్సయ్య, రొండ్ల మహేందర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,అశోక్,కనకయ్య,రమేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలిలో ప్రసాద్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు,మురళి యాదవ్,విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య,గురు స్వామి,బెజ్గాం శ్రీను,నాయకులు శ్రీధర్ ముదిరాజ్,రాజు ముదిరాజ్,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు..



పాఠశాలలోని విద్యార్థులకు సుచి శుభ్రత గల ఆహారాన్ని అందించేందుకు కృషి చేయండి...

మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి...

తెలుగు వెలుగు ప్రతినిధి

పాఠశాలలోని విద్యార్థులకు శుచి, శుభ్రత గల ఆహారాన్ని అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి సూచించారు.మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి కూకట్పల్లి హై స్కూల్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. అదే సమయంలో మధ్యాహ్న భోజనము అమలు తీరును పరిశీలించారు. విద్యార్థినీ విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించేందుకు సిబ్బంది ప్రయత్నించాలని సూచించారు. అలాగే వంట గదిలో అపరిశుభ్రతకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బంది దేనని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ కిషన్, ప్రధానో పాధ్యాయులు నరేందర్ రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలిలో ప్రసాద్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు,మురళి యాదవ్,విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య,గురు స్వామి,బెజ్గాం శ్రీను,నాయకులు శ్రీధర్ ముదిరాజ్,రాజు ముదిరాజ్,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు..

నిరుపేద ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు... పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

తెలుగు వెలుగు ప్రతినిధి

నిరుపేద ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అమలు జరుగుతున్నాయని పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 173 మంది లబ్ధిదారులకు 1,73,20,068/-ఒక కోటి డెబ్బై మూడు లక్షల ఇరవై వేల అరవై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు బుధవారం ఆరెకపూడి గాంధీ అందజేశారు.కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ , కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి చెక్కుల రూపేణా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 73 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల అడబిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ప్రసాద్, లక్ష్మీనారాయణ, కాశినాథ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, అష్రాఫ్, పోశెట్టి గౌడ్ ,శ్రీహరి లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హరిహరసుతుడు అయ్యప్ప సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

తెలుగు వెలుగు ప్రతినిధి

గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అయ్యప్ప నామస్మరణతో చేపట్టే ప్రతీ పనిలో విజయం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్,కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్,నాయకులు మూసా ఖాన్, ఇమ్రాన్ బెగ్, వాహీద్,శాకీర్,మక్సుద్ అలీ, శ్రవణ్, జునైద్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

భాగ్యరధి కాలేజిలో సాధారణ ఎలక్షన్ ను తలపించిన ఎలక్షన్స్..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని భాగ్యరధి జూనియర్ కళాశాల లో విద్యార్థులకు ఎలక్షన్ విధానం తెలియజేయుటకు మాక్ అసెంబ్లీ పెట్టి అందులో సీఎం రోల్,ప్రతిపక్ష పార్టీ లీడర్,స్పీకర్ రోల్ చేయుటకు ప్రత్యక్షంగా ఎలక్షన్ నిర్వహించారు.అందుకుగాను ఆరుగురు సీనియర్ విద్యార్థులు అర్జున్ మౌర్య, డి.ప్రేమ్ కుమార్,ఎం.సాయి చరణ్,మహమ్మద్ అఫ్రోజ్, మహమ్మద్ తాజుద్దీన్,మహమ్మద్ బిలాల్ లు ఎలక్షన్ లో పోటీ చేయడం జరిగినది. 22-11-24 నుండి 25-11-24 వరకు నామినేషన్ సమర్పించారు.26-11-24 సింబల్స్ కేటాయించడం,ప్రచారం చేసుకోవడం జరిగినది. 27-11-24 నా బ్యాలెట్ పేపర్,సీక్రెట్ బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటింగు సీనియర్ బాయ్స్ వినియోగించుకోగా 245 మంది విద్యార్థులలో 175 మంది ఓటింగ్ లో పాల్గొనడం జరిగినది. ఉదయం10 గంటల నుండి 12 గంటల వరకు ఒక క్రమ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగినది.12 గంటల తర్వాత బ్యాలెట్ బాక్స్ తెరిచి కౌంటింగ్ ప్రారంభించగా మహమ్మద్ తాజుద్దీన్ కు 81 ఓట్లతో ప్రథమ స్థానంలో సీఎం అభ్యర్థిగా ఎంపికయ్యారు.డి.ప్రేమ్ కుమార్ 36 ఓట్లతో ద్వితీయ స్థానంలో ప్రతిపక్ష లీడర్ గా, మహమ్మద్ బిలాల్ 26 ఓట్లతో స్పీకర్ గా ఎంపికయ్యారు. ఓటింగ్ లో పాల్గొన్న విద్యార్థులు అందరూ చాలా ఆనందాన్ని వ్యక్తం పరచారు. మాక్ అసెంబ్లీ జరపడానికి తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి విద్యార్థులు కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎన్.వెంకట్ రెడ్డి,సిహెచ్.గోవిందరెడ్డి,జి.రమేష్ బాబు,కె.రామకృష్ణ,నల్ల జై శంకర్ గౌడ్,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కొరకు యువత,విద్యార్థి లోకం ఆలోచించాలి:

భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

షాహిద్ భగత్ సింగ్ కలలుగన్న సోషలిజం కొరకు యువత విద్యార్థి లోకం ఆలోచించాలని భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ సూచించారు.హైదరాబాద్ నగరంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఆయన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాంధీనగర్,జగద్గిరిగుట్ట, మక్దుమ్ నగర్,భగత్ సింగ్ మార్గ్ ప్రాంతలలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి గాజులరామారం లోని విన్ పాలస్ ఫంక్షన్ హల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సుమారు 600 మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ చిన్నతనంలోనే స్వంతంగా చదివి ఆలోచించే గుణం కలిగివుండెవారని అందుకే సమాజంలో జరిగిన అన్ని అన్యాయాలను ప్రశ్నిస్తూ వాటికి శాస్త్రీయమైన సమాదానాలు రాబట్టేవారని అందుకే తన జీవితంలో ఎవరు చెయ్యని సాహసాన్ని చేసి ఈ దేశ స్వాతంత్రం కోసం ఆశువులు బాసారని అన్నారు.తన చుట్టూ ఉన్న సమాజాన్ని చూస్తూ అప్పటికే ఉన్న మత,కుల,లింగం లాంటివి మనుషులను విభజించటానికే ఉపయోగపడుతున్నాయని అలాంటి విభజన ఉండొద్దంటే ఈ దేశంలో అందరూ సమానులే అనేభావన తీసుకురావాలని ఆనాడే 17 సంవత్సరాల వయసులోనే నౌజవాన్ సభ ఏర్పాటు చేసి ప్రజలు ముక్యంగా యువత,మహిళలు కులం,మతం అనే అభిప్రాయాల నుండి దూరం ఉండాలని,శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని కోరాడని అన్నారు.అంతే కాకుండా ఈ దేశ సంపద కొంత మంది చేతిలో కేంద్రికృతం కాకుండా అందరికి చెందాలని దాన్ని కేవలం సోషలిస్టు వ్యవస్థతోనే సాధించవచ్చు అని అన్నారు.భగత్ సింగ్ విప్లవకారుడిగా మారడానికి కారణం చదువని,చదివిన చదువును ఆచరణలో చూపాడు కాబట్టే అయినా ఇంతమందికి నేటికీ స్ఫూర్తిగా,చైతన్యం అందిస్తునె ఉన్నారన్నారు.భగత్ సింగ్ గురించి మాట్లాడాలని అప్పుడే ప్రజాస్వామ్యంను బతికించుకోగల్గుతామని అన్నారు.కావున యువత విద్యార్థులు భగత్ సింగ్ గురించి చదవాలని అన్నారు.భగత్ సింగ్ ఆనాడే మతం పేరుతో జరిగిన దోపిడీని,దౌర్జన్యాలను వ్యతిరేకించాడని,నేడు భగత్ సింగ్ బతికి ఉంటే మత రాజకీయాలను వ్యతిరేకించేవారని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా గాంధీనగర్ లో ఠాగూర్ పాఠశాల విద్యార్థులు ఆయనకు ఘనస్వాగతం పలకగా జగద్గిరిగుట్ట,భగత్ సింగ్ మార్గ్లో సిపిఐ నాయకులు,విన్ పాలస్ ఫంక్షన్ హల్లో నేతాజీ విద్యార్థులు వేదిక పైకి ఆహ్వానించారు. సంఘమిత్ర,పటేల్,ఫ్రీడమ్,నాగార్జున,సాధన,బాపూజీ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలపై నృత్యాలు చెయ్యగా,పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు. ప్రజానాట్యమండలి అధ్యక్షుడు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య,జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,భాస్కర్ బృందం,వెంకటాచారి బృందం దేశభక్తి పాటలు పాడి విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపారు.ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ నేత్రుత్వం వహించగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కిషన్,జనవిజ్ఞాన వేదిక నాయకులు రావుల వరప్రసాద్,సిపిఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం,మహిళా సమాఖ్య నాయకురాలు హైమావతి,మండల కార్యదర్శులు శ్రీనివాస్,కృష్ణ, సత్యప్రచారక్ మోహన్ బైరాగి,డాక్టర్ రోష్ని,డాక్టర్ సోము మర్ల,డాక్టర్ జతిన్,రచయిత దీవికుమార్, ఠాగూర్ హై స్కూల్ చైర్మన్ బండారు సాయికుమార్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య,కార్యవర్గ సభ్యులు సదానంద్,రాములు,సీ. వెంకటేష్,సహాదేవ్ రెడ్డి,కే.వెంకటేష్,నర్సింహ రెడ్డి,రాంరెడ్డి,బాలరాజ్,రమేష్,,దావీద్,వాసు, సామెల్,రవి,నాగప్ప, సాయిలు,ఇమమ్ బాలాజీ,కనకయ్యలు పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు సంతోష్,వెంకటేష్ లు నాయకత్వం వహించి వందన సమర్పణ చేశారు..

ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయండి

నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు

నిర్మల్, నవంబర్ 27తెలుగు వెలుగు:

నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారం కీలక ములుపు తిరిగింది. ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థులతో చర్చించిన కలెక్టర్... ఫ్యాక్టరీ పనులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సీఎంతో మరోసారి చర్చిస్తామన్నారు.ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారంలో కీలక ట్విస్ట్ చోటుచేసుకుంది. రెండు రోజులుగా ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయాలంటూ దిలావర్పుర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల తీవ్ర ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిరసన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు, నాలుగు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తప్పకుండా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. మేరకు ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపివేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత ప్రభుత్వం దిలావర్పూర్ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. అప్పటి నుంచి గ్రామస్తులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఫాక్టరీ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటంతో.. మంగళవారం గ్రామస్తులు మరోసారి ఫ్యాక్టరీ రద్దు చేయాలని రోడ్డెక్కారు. దాదాపు 10 గంటలకు పైగా పిల్లా పెద్దా అంతా కలసి అర్ధరాత్రి వరక ధర్నాకు దిగారు. గ్రామస్తులకు నచ్చజెప్పడానికి వచ్చిన ఆర్డీవో కళ్యాణిని బంధించారు. ఎట్టకేలకు ఎస్పీ జోక్యం చేసుకొని ఆర్డీవోను వారి నుంచి విడిపించి, పలువురి అరెస్ట్ చేశారు.బుధవారం మరోసారి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మహిళలు పురుగుల మందు డబ్బాలతో రోడ్డు మీదికి వచ్చి అరెస్ట్ చేసిన వారి తక్షణమే విడుదల చేయాలని పట్టు బట్టారు. ఫాక్టరీని రద్దు చేయాలంటూ ఆందోళనకు చేపట్టారు. ఈ వ్యవహారం స్పందించిన కలెక్టర్ అభిలాష అభినవ్ గ్రామస్తులతో చర్చలు చేపట్టారు. అనంతరం ఫ్యాక్టరీ పనులు తక్షణమే నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్య ప్రభుత్వానికి నివేదిక పంపించామని, మరోసారి సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గౌతమ్ అదానీపై గందరగోళం..

లోక్‌సభలో విపక్షాల గందరగోళం

అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి

సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ

అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్

కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, నవంబర్ 27తెలుగు వెలుగు:

అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లిలో అనబోయిన సందీప్ యాదవ్ నూతన గృహ ప్రవేశం,కుమారుడి ఉయ్యాల వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్,భరత్ కుమార్,పాక్స్ డైరెక్టర్ వెంకటేష్,సీనియర్ నాయకులు వేణు గౌడ్,యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్,నాయకులు శ్రీధర్ ముదిరాజ్,రాజు ముదిరాజ్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి :

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజలో కుమార్ యాదవ్ కుమారులు కిషోర్ యాదవ్,ఉదయ్ యాదవ్ స్వామి ఆధ్వరంలో పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి.ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, జగదీష్ గుప్తా,జోగారావు,జగదీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

కష్టపడి పనిచేసేవారినే ప్రజలు అదరిస్తారు:

మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి..

తెలుగు వెలుగు ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ రాజ్య లక్ష్మి నగర్ నూతన అధ్యక్షులు గా అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన కృష్ణారెడ్డి.బుధవారం రోజు కార్పొరేటర్ ఆఫీస్ లో రాజ్యలక్ష్మి నగర్ నూతన కమిటీ లెటర్ ప్యాడ్ ను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన కృష్ణారెడ్డి ఈ సారి స్థానికుల కోరిక మేరకు ఎన్నికలు నిర్వయించిన కూడా బస్తి వాసులు అదే అభిమానం కృష్ణారెడ్డి పై చూపించారు.పని చేసే ప్రతి ఒక్కరిని ప్రజలు ఇలాగే అదరిస్తారని సురేష్ రెడ్డి అన్నారు.మొత్తం కాలనీలో ఉన్న ఓట్ల సంఖ్య 194,అందులో పోల్ అయినవి 170 ఓట్లు,కృష్ణారెడ్డి కి 92 రాగ,ఇద్దరు ప్రత్యర్థులకు 40,38 ఓట్లు వచ్చాయి.అత్యధిక ఓట్లు పొంది గెలుపొందిన కృష్ణారెడ్డి కి సురేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి,కాలనీ మద్దతుదారులు కార్పొరేటర్ కి ధన్యవాదములు తెలిపారు.మాకు ఎప్పుడూ అండగా ఉండాలని సురేష్ రెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ,అధ్యక్షులు కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి,ఉపాధ్యక్షులు కుమారస్వామి,సత్తి రెడ్డి, గోపాల్,బలరాం,నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690